## విలేకరులు కావలెను

భారత్ RNI.APTEL/16364/2023 తెలుగు దినపత్రిక BHARATH REPORTER రిపోర్టర్

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న భారత్ రిపోర్టర్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను.తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికీ, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి:

**7668886666**



Postal Licenced No: HDP/010/2024-2026

# భారత్

RNI.APTEL/2023/88573 తెలుగు దినపత్రిక

BHARATH REPORTER రిపోర్టర్

BHARAT REPORTER RNI.APTEL/2023/88573 TELUGU DAILY NEWS PAPER

అనంతపురం - సంపుటి : 01 సంచిక : 238 ఎడిటర్.. కొట్లపల్లి ఫౌజియా పేజిలు : 08, వెల . రూ. 2/- మంగళవారం - 15 - ఏప్రిల్ - 2025


## రూ.5-10 లక్షలకు పసిబిడ్డల విక్రయం.. ముఠా అరెస్టు




దిల్లీ: నవజాత శిశువులను అపహరించి.. ధనవంతులకు రూ.5-10 లక్షలకు విక్రయిస్తున్న ఓ ముఠాను దిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఇద్దరు మహిళలు సహా ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితుల నుంచి నాలుగు రోజులున్న ఇద్దరు చిన్నారులను రక్షించినట్లు పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిగతా..2లో

## దయచేసి ఉక్రెయిన్‌కు రండి.. ట్రంప్‌కు జెలెన్ స్కీ విజ్ఞప్తి




న్యూఢిల్లీ : : రష్యా ఉక్రెయిన్ యుద్ధం మరోసారి భీకరంగా కొనసాగుతోంది. రెండు దేశాలు ఒకరిపై ఒకరు అటాక్ చేసుకోవడానికి ఏ మాత్రం వెనుకాడటం లేదు. ఇటీవలే ఉక్రెయిన్‌లోని సుమీ నగరంపై రష్యా బాలిస్టిక్ క్షిపణి తో దాడి చేసింది. ఈ ఘటనలో 30 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా అనేక మంది గాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే మిగతా..2లో

## కర్నూలులో డీఆర్‌డీవో లేజర్ ఆయుధ పరీక్ష సక్సెస్.. భారత్ సరికొత్త రికార్డు




కర్నూలు: భారత అమ్ములపొదిలోకి సరికొత్త లేజర్ అస్త్రం చేరనుంది. అధిక శక్తి కలిగిన లేజర్ ఆధారిత ఆయుధాన్ని డీఆర్డీవో తొలిసారి విజయవంతంగా పరీక్షించింది. ఇందుకు ఏపీలోని కర్నూలు జిల్లా వేదికైంది. ఈ సందర్భంగా 30 కిలోవాట్ల లేజర్ ఆధారిత ఆయుధ వ్యవస్థను ఉపయోగించి మిగతా..2లో

# చంద్రబాబు సర్కార్ కీలక నిర్ణయం.. మరో 44 వేల ఎకరాల భూ సేకరణకు సన్నద్ధం..



- ప్రస్తుతం రాజధానిలో అందుబాటులో ఉన్న భూమి కేవలం 2,000 ఎకరాలు మాత్రమే
- 44 వేల ఎకరాల సమీకరణ ద్వారా అమరావతి భవిష్యత్ కోసం ప్రణాళికలు సిద్ధం
- అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించాలన్న ఆలోచన
- అమరావతి రీ-ఎంట్రీ ఈసారి రైతుల పునఃవిశ్వాసంతో, మౌలిక అవసరాలపై స్పష్టతతో కనిపిస్తోంది
- రూ.కోట్లు పలుకుతున్న భూములను భూ సేకరణ ద్వారా సాధ్యం కాదని భావిస్తున్న ప్రభుత్వం భూ సమీకరణకు సిద్ధం అవుతోంది.

ప్రపంచ బ్యాంకు కూడా మరిన్ని భూములు సమీకరించాలని సూచించినట్లు సమాచారం. రాజధానికి రుణాలు సమకూరుస్తున్న ఈ సంస్థ కొన్ని ప్రయోజనకర ఫలితాలను ఆశిస్తోంది. ఈ కారణంగానే రాజధాని విస్తరణకు మరో 44 వేల ఎకరాలను భూసమీకరణ ద్వారా తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికేఎక్కడెక్కడ భూములు సమీకరించాలో కొన్ని ప్రాంతాలను ప్రతిపాదిస్తూ సీఆర్‌డీఏ నివేదిక సిద్ధం చేసింది.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి మరింత వేగం పుంజు కుంటోంది. అమరావతిని ఒక సమగ్ర, ప్రగతిశీల రాజధానిగా తీర్చిదిద్దే క్రమంలో చంద్రబాబు నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వం మరో భారీ అడుగు వేసింది. రాజధానిలో పెరుగుతున్న అవసరాలు, కీలక పౌర సదు పాయాలకు స్థలాభావం కారణంగా మరో 44,676 ఎకరాల భూమి సమీకరణకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. దీని కోసం సంబంధిత అధికారులు ఇప్పటికే రంగంలోకి దిగారు.

రైతులే ముందుకొస్తున్నారు..

ఈసారి విశేషం ఏమిటంటే - గతానికి భిన్నంగా, రైతులే ముందుగా ప్రభుత్వాన్ని సంప్రదించి తమ భూములను మిగతా..2లో




## ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్‌కు షాక్... ఒకేసారి 248 మంది ఔట్

అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సం చలన నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఫైబర్ నెట్ కార్పొరేషన్లో పని చేస్తున్న 248 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యో గులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా వీరంత గత వైసీపీ ప్రభుత్వంలో మిగతా..2లో

## రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌కు బాబు, పవన్ నివాళులు

- అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామన్న ఏపీ సీఎం చంద్రబాబు
- సమసమాజ స్థాపన చేయాలనే తపనతో అంబేద్కర్ రాజ్యాంగ రూపకల్పన యజ్ఞం చేపట్టారన్న పవన్



- కూటమి పాలనలో ఆయా వర్గాలకు భరోసా కల్పిస్తామని హామీ




## బెంగాల్ దారిలో కర్ణాటక.. వక్ఫ్ చట్టంపై కాంగ్రెస్ ప్రభుత్వం..

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టంపై పలు రాష్ట్రాల్లో ముస్లింలు ఆందోళన చేస్తున్నారు. బెంగాల్‌లో ఏకంగా ఈ నిరసనలు హింసాత్మకంగా మారాయి. ముగ్గురు చనిపోయారు. ఆందోళనల్లో పాల్గొన్న 150కి పైగా వ్యక్తుల్ని పోలీసులు అరెస్ట్ చేశారు. మరోవైపు, తమ రాష్ట్రంలో వక్ఫ్ చట్టాన్ని అమలు చేసేది లేదని సీఎం మమతా బెనర్జీ స్పష్టం చేశారు. ఆందోళనకారులు శాంతి యుతంగా ఉండాలని కోరారు.

## రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు



- **అప్పటి నోటిఫికేషన్‌లకు ఎస్సీ రిజర్వేషన్లు వర్తించవు: ఉత్తమ్**
- **ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అన్న మంత్రి**
- **జీవో మొదటి కాపీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందించినట్లు వెల్లడి**
- **భారీస్థాయిలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నామన్న దామోదర**

హైదరాబాద్: తెలంగాణలో విద్య, ఉద్యోగ అవకాశాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామన్నారు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి. ఎస్సీ వర్గీకరణ అమలు చరిత్రాత్మకమైనదని చెప్పుకొచ్చారు. ఈరోజు నుంచే ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లు అమలవుతాయని స్పష్టం చేశారు. త్వరలోనే అన్ని నోటిఫికేషన్లు ఎస్సీ రిజర్వేషన్ల అమలుతో విడుదల అవుతాయని తెలిపారు. ఇదే సమయంలో గత ఏడాది ఫస్ట్ ఆగస్టు కు ముందు ఇచ్చిన నోటిఫికేషన్లకు మిగతా..2లో

## అణగారిన వర్గాల సంక్షేమం కోసం బాబాసాహెబ్ చేసిన పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకం: సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్: రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

## దేశానికే ఆదర్శంగా గిగ్ వర్కర్ల చట్టం, మే డే నుంచి అమల్లోకి - సీఎం రేవంత్ రెడ్డి



: గిగ్ వర్కర్లకు భద్రత కల్పించే బిల్లు ముసాయిదాను వెంటనే ప్రజాభిప్రాయానికి అందుబాటులో ఉంచాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని తుది ముసాయిదాను రూపొందించాలని సూచించారు. సోమవారం సచివాలయంలో గిగ్ వర్కర్లు, యూనియన్ల ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో మిగతా..2లో

# ప్రజావాణి కార్యక్రమంలో మరింత పారదర్శకమైన విధానాలను అమలు చేయాలి

- మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో వారంలో రెండు రోజులు కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమం
- ప్రజావాణిలో ప్రత్యేక డెస్క్‌లు ఏర్పాటు
- అధికారుల స్థాయిలో కమిటీ వేసి అందుకు సంబం ధించిన మార్గదర్శకాలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు
- ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పారదర్శకంగా అందుబాటులో ఉంచాలి
- అర్జీల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేయటం సులభమవుతుంది




హైదరాబాద్: ప్రజల అర్జీలను పరిష్కరించడంలో విజయవంతంగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో మరింత పారదర్శకమైన విధానాలను అమలు చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజాభవన్‌లో కొనసాగుతున్న ప్రజావాణి డ్యాష్ బోర్డుతో అనుసంధానం చేయాలని చెప్పారు.

**వివిధ విభాగాలకు ప్రజావాణిలో ప్రత్యేక డెస్కులు ఏర్పాటు చేశామని, గల్ఫ్ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రవాసీ ప్రజావాణి ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. అర్జీదారులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అత్యవసరమైన అర్జీలుంటే అక్కడికక్కడే పరిష్కరిస్తామని, అంబులెన్స్ సదుపాయం కూడా ప్రజావాణి జరిగే రోజుల్లో అందుబాటులో ఉం చినట్లు చెప్పారు. ప్రజావాణి డ్యాష్ బోర్డు యాక్సెస్‌ను తనకు అందించాలని, తనకు లైవ్ యాక్సెస్ ఉండేలా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.**




## పరారీలో ఉన్న పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణం నిందితుడు మెహుల్ చోక్సీ అరెస్ట్

- రూ. 13,850 కోట్ల పీఎన్‌బీ కుంభకోణంలో చోక్సీ నిందితుడు
- జనవరి 2018లో ఇండియా నుంచి పరార్
- తాజాగా బెల్జియంలో అరెస్ట్.. ధ్రువీకరించిన సీబీఐ

## "నిప్పుతో చెలగాటం".. యూనస్‌కి హసీనా వార్నింగ్..




న్యూఢిల్లీ : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా, తాత్కాలిక దేశాధినేత మహ్మద్ యూనస్‌కి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఆయనను విదేశాలతో కలిసి దేశ పతనానికి కుట్ర పన్నిన "స్వార్థపరుడైన రుణగ్రహీత"గా అభివర్ణించారు. విద్యార్థి నిరసనకారుడు మిగతా..2లో

## కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు




హర్యానా: కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతున్నారు. అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ సర్కార్ బిజీగా ఉంది. మేం పర్యావరణాన్ని కాపాడుతుంటే.. వాళ్లు అటవీ సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు 135వ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ హర్యానా రాష్ట్రం, యమునా నగర్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రధాని మోదీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోని పాలనని ప్రస్తావించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అటవీ భూములను నాశనం చేస్తుంది. బీజేపీ చెత్త నుంచి మంచి పనులు చేయాలని చూస్తుంటే కాంగ్రెస్ ఉన్న అడవులను నాశనం చేస్తుంది. ప్రకృతి నష్టం, జంతువులకు ప్రమాదం జరుగుతుంది.

Postal Licenced No: HDP/010/2024-2026
భారత్ రిపోర్టర్
RNI.APTEL/2023/88573
తెలుగు దినపత్రిక
BHARATH REPORTER



## రూ.5-10 లక్షలకు పసిబిడ్డల విక్రయం.. ముఠా అరెస్టు

మొదటి పేజి తరువాయి

గుజరాత్, రాజస్థాన్, ఢిల్లీలోని పలు ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆసుపత్రులే లక్ష్యంగా ఈ ముఠా కార్యకలాపాలు కొనసాగిస్తోంది. ఇప్పటివరకు దాదాపు 35 మంది చిన్నారులను విక్రయించింది. ఇటీవల ద్వారకా జిల్లాలోని ఉత్తమ్‌నగర్‌లో కొందరు వ్యక్తులు ఓ శిశువును విక్రయించడానికి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వారిని అదుపులోకి తీసుకోవడంతో ఈ ముఠా గుట్టు రట్టయ్యింది.

భారత్ అప్పగింత అభ్యర్థన.. బెల్జియంలో మెహుల్ ఛోక్సీ అరెస్టు

అపహరించిన శిశువులను ఢిల్లీ చుట్టుపక్కల ఉన్న మురికివాడల్లో ఉంచి.. పిల్లలు లేని ధనవంతులకు వారిని రూ.5 నుంచి రూ.10 లక్షలకు విక్రయిస్తున్నారు. వారి నుంచి ఇద్దరు నవజాత శిశువులను కాపాడామని.. చిన్నారులు గుక్కపట్టి ఏడుస్తున్నా పట్టించుకోకుండా నిందితులు వారి విక్రయానికి ప్రయత్నించారని పోలీసులు తెలిపారు. మురికివాడల్లోనే కాకుండా దేశ రాజధానిలోని ధనవంతుల నివాస ప్రాంతాల్లో కూడా ఈ ముఠాకు విస్తృతమైన నెట్‌వర్క్ ఉందని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ రాకెట్‌లో కొందరు వైద్యుల సహకారం కూడా ఉండొచ్చని అనుమానిస్తున్నారు. శిశువులను ఎవరెవరికి విక్రయించారనే విషయాన్ని తెలుసుకోవడానికి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## దయచేసి ఉక్రెయిన్‌కు రండి.. ట్రంప్‌కు జెలెన్ స్కీ విజ్ఞప్తి

మొదటి పేజి తరువాయి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంపు నకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ  కీలక విజ్ఞప్తి చేశారు. దయచేసి ఒకసారి ఉక్రెయిన్‌ను సందర్శించాలని సూచించారు. యుద్ధంలో దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించాలని ఆహ్వానించారు. తాజాగా జెలెన్ స్కీ ఓ ఇంటర్వ్యూలో భాగంగా మాట్లాడారు. రష్యా దాడి వల్ల కలిగిన విధ్వంసాన్ని అర్థం చేసుకోవడానికి ఉక్రెయిన్ పర్యటన ఎంతో అవసరమని తెలిపారు. 'ట్రంప్ ఒకసారి ఉక్రెయిన్ ను సందర్శించాలి. యుద్ధం వల్ల మా దేశంలో జరిగిన విధ్వంసాన్ని చూడాలి. ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు, ఒప్పందంపై సంతకం చేసేముందు ఒకసారి ఉక్రెయిన్‌లో పర్యటించి అక్కడి వాస్తవ పరిస్థితిని గమనించాలి. ఉక్రెయిన్‌లోని ఆస్పత్రులు, చర్చిలు సందర్శించాలి. సాధారణ పౌరులు, యోధులను కలవాలి' అని తెలిపారు. దీని వల్ల పుతిన్ చేసిన విధ్వంసాన్ని అర్థం చేసుకోవడం వీలవుతుందని చెప్పారు. అంతేగాక అమెరికా ఎవరితో ఒప్పందం కుదుర్చుకుందో కూడా అర్థం అవుతుంది అని వెల్లడించారు. కాగా, 2022 ఫిబ్రవరి 24 నుంచి రష్యా ఉక్రెయిన్ యుద్ధం కానసాగుతున్న విషయం తెలిసిందే.

## కర్నూలులో డీఆర్‌డీవో లేజర్ ఆయుధ పరీక్ష సక్సెస్.. భారత్ సరికొత్త రికార్డు

మొదటి పేజి తరువాయి

డ్రోన్లను కూల్చివేసే పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్ష విజయవంతమైంది. వివరాల ప్రకారం.. శత్రువుల క్షిపణులు, డ్రోన్లు, అస్త్రాలను క్షణాల్లో నేలకూల్చే అద్భుతమైనన లేజర్ వ్యవస్థను డీఆర్‌డీవో తీసుకువచ్చింది. కర్నూలులోని ఓర్వకల్లులో నేషనల్ ఓపెన్ ఎయిర్ రేంజ్‌లో ఆదివారం ప్రయోగం జరిగింది. ఫిక్స్‌డ్ వింగ్ ఎయిర్ క్రాఫ్టులు, మిస్సైళ్లు, డ్రోన్లను ఈ లేజర్ ఆయుధంతో కూల్చివేయడం ఈ పరీక్ష ముఖ్య ఉద్దేశం. ఈ క్రమంలో లేజర్ కిరణం తాకగానే, లక్ష్యంగా ఉన్న వస్తువు కాలి బూడిదైంది. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో భారత రక్షణ వర్గాల్లో హర్షం వ్యక్తమైంది. దీంతో, ఇలాంటి వ్యవస్థ కలిగిన అమెరికా, చైనా, రష్యా దేశాల సరసన భారత్ చేరింది. ఇజ్రాయెల్ సైతం ప్రయోగాలు చేస్తోంది. ఇక, దీనికి సంబంధించిన వీడియోలను డీఆర్‌డీవో ట్విట్టర్ ఖాతాలో షేర్ చేసింది. అయితే, ఈ ఆయుధాన్ని హైదరాబాద్‌లోని డీఆర్‌డీవో ల్యాబ్ సెంటర్ ఫర్ హై ఎనర్జీ సిస్టమ్స్ అండ్ సైన్సెస్  అభివృద్ధి చేసింది. దేశంలోని ఇతర ల్యాబ్‌లు, విద్యా సంస్థలు, పరిశ్రమలు సైతం ఇందులో పాలుపంచుకున్నాయి. ఈ ఆయుధానికి %వీఖ-2(గా) ఇజుఔ% అని పేరు పెట్టారు. తాజా పరీక్షలో ఈ అస్త్రం తన పూర్తిస్థాయి సామర్థ్యాన్ని చాటినట్లు డీఆర్‌డీవో ప్రకటించింది. చాలా దూరంలో ఉన్న ఫిక్స్‌డ్ వింగ్ డ్రోన్లను నేలకూల్చింది. అదే విధంగా డ్రోన్ల దాడిని తిప్పికొట్టింది. 'శత్రువుల' నిఘా సెన్సార్లు, యాంటెన్నాలను ధ్వంసం చేసి, మెరుపువేగంతో సెకన్లలోనే లక్ష్యాలపై విరుచుకుపడే సామర్థ్యాన్ని చాటింది.

## ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్‌కు షాక్... ఒకేసారి 248 మంది ఔట్

మొదటి పేజి తరువాయి

నియమితులైనవారు కావడం గమనార్హం. కాగా గత ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేసిన వీరంతా వైసీపీ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారనే ప్రచారం సాగింది. దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వీరిని తొలగించాలనే డిమాండ్ వినిపిస్తోంది. చివరికి ఒక అవుట్ సోర్సింగ్ సంస్థతో ఉన్న ఒప్పందాన్ని రద్దు చేశారు. దీనితో ఒక్కసారిగా ఫైబర్ నెట్ కార్పొరేషన్లో 248 మంది ఉద్యోగుల్ని తొలగించారు. అయితే వీరి తొలగింపుతో ఫైబర్ నెట్ కార్యకలాపాలు నిలిచిపోయే ప్రమాదం ఉంది. దాన్ని కొత్త ఉద్యోగులతో భర్తీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తాజాగా తొలగించినవారిలో టెక్నికల్ నాలెడ్జ్ ఉన్న ఉద్యోగులు కూడా ఉన్నారు. చాలామంది వైజాగ్ నెట్వర్క్ ఆపరేషన్ సెంటర్ లో పనిచేస్తున్నారు. వీరిని తొలగించడంతో %చీూజ% దాదాపు మూతపడే పరిస్థితి వచ్చిందనే వాదన వినిపిస్తోంది. అక్కడ ఏమైనా టెక్నికల్ సమస్యలు వస్తే పరిష్కరించేవారు లేకుండాపోయారంటున్నారు. ఇప్పుడు అక్కడ సెక్యూరిటీ సిబ్బంది మాత్రమే మిగిలారు అంటున్నారు. కొత్తగా టెక్నికల్ సిబ్బందిని నియమించలేదని.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా తొలగించడంపై విమర్శలు వస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫైబర్ నెట్ను బలోపేతం చేయాలని అనుకుంటున్నారు. తాజాగా ఉద్యోగుల తొలగింపుతో ఖాళీలు వచ్చాయి.. దీంతో యువతకు ఆ ఉద్యోగాలు కల్పించవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలను విస్తృతంగా అందించవచ్చు అంటున్నారు. 2014-19 మధ్యకాలంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏపీ ఫైబర్ నెట్ను అభివృద్ధి చేశారు. కానీ ఇప్పుడు అప్పుల్లో కూరుకుపోయిందని తెలుస్తోంది.. జగన్ ప్రభుత్వంలో ఫైబర్ నెట్ రూ.2, 171 కోట్ల అప్పుల్లో మునిగిందని తెలుస్తోంది. ఈ ఫైబర్ నెట్ కనెక్షన్లు కూడా 12 లక్షల నుంచి 5 లక్షలకు పడిపోయాయంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఫైబర్ నెట్లో జరిగిన అక్రమాలపై విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. గత ఐదేళ్లలో రూ.5,400 కోట్ల ఆర్థిక లావాదేవీలు జరిగాయని.. ఇందులో దాదాపు రూ.500 కోట్ల వరకు అక్రమాలు జరిగాయని ప్రాథమికంగా గుర్తించినట్లు తెలుస్తోంది. ఉద్యోగులుగా నియమితులైన వైఎస్సార్సీపీ కార్యకర్తలు కార్యాలయాలకు రాకున్నా వారికి జీతాలు ఇచ్చారంటున్నారు.

## బెంగాల్ దారిలో కర్ణాటక.. వక్ఫ్ చట్టంపై కాంగ్రెస్ ప్రభుత్వం..

మొదటి పేజి తరువాయి

తమ పార్టీ ఈ చట్టాన్ని వ్యతిరేకించిందని, కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది, ఏదైనా ఉంటే కేంద్రంతో తేల్చుకోవాలని ఆందోళనకారులకు తెగేసి చెప్పారు. ఇదిలా ఉంటే, బెంగాల్ దారిలో కర్ణాటక ప్రభుత్వం కూడా నడుస్తోంది. కాంగ్రెస్ నేత, కర్ణాటక మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. కర్ణాటక ప్రభుత్వం ఈ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయదని చెప్పారు. "మమతా బెనర్జీ, తమిళనాడు ముఖ్యమంత్రి, కేరళ ప్రభుత్వం, కర్ణాటక ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టం తమకు ఆమోదయోగ్యం కాదని నిర్ణయం తీసుకున్నాయి. ఈ బిల్లు ఆమోదం పొందకూడదు కానీ, ఆమోదం పొందింది. మాకు కోర్టులో న్యాయం జరుగుతుందని ఖచ్చితంగా అనుకుంటున్నాము. కర్ణాటకలో దీనిని అమలు చేయము" అని అన్నారు. ముర్షిదాబాద్‌లో జరిగిన హింసలో ముగ్గురు వ్యక్తులు మరణించడం బాధగా ఉందని జమీర్ అహ్మద్ ఖాన్ అన్నారు. ఆదివారం, మియత్ ఉలేమా-ఎ-హింద్ చీఫ్ మహమూద్ మదానీ వక్ఫ్ చట్టాన్ని తీవ్రంగా విమర్శించారు. ఈ చట్టం సంస్కరణల ముసుగులో భూ ఆక్రమణల్ని సులభతరం చేసిందని ఆయన అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, భూకబ్జాదారులకు వక్ఫ్ ఆస్తులను సంపాదించడానికి ఈ చట్టం సహకరిస్తుందని ఆరోపించారు.

## పరారీలో ఉన్న పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణం నిందితుడు మెహుల్ చోక్సీ అరెస్ట్




న్యూఢిల్లీ : పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) కుంభకోణం కేసులో పరారీలో ఉన్న వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీని బెల్జియంలో అరెస్ట్ చేసినట్టు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) తెలిపింది. రూ. 13,850 కోట్ల పీఎన్‌బీ కుంభకోణం బయటపడటంతో చోక్సీ జనవరి 2018లో ఇండియా నుంచి పరారయ్యాడు. సీబీఐతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా ఆయన కోసం తీవ్రంగా గాలిస్తోంది. చోక్సీపై ముంబై కోర్టు మే 23, 2018లో ఒకసారి, జూన్ 15, 2021లో మరోసారి అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. తాజా అరెస్ట్ నేపథ్యంలో అనారోగ్య కారణాలు చూపుతూ బెయిలు కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది.  చోక్సీ ప్రస్తుతం భార్య ప్రీతి చోక్సీతో కలిసి బెల్జియంలోని ఆంట్‌వెర్ప్‌లో ఉంటున్నాడు. ప్రీతి చోక్సీ బెల్జియం పౌరురాలు కావడం గమనార్హం. కాగా, మెహుల్ చోక్సీకి బెల్జియంలో తన భార్యతో కలిసి నివసించేందుకు అక్కడి ప్రభుత్వం నవంబర్యం న 15, 2023లో 'ఎఫ్ రెసిడెన్సీ కార్డ్' జారీ చేసింది. యూరోపియన్ యూనియన్ జాతీయులు కానివారు బెల్జియంలో తన భాగస్వామితో కలిసి చట్టబద్ధంగా నివసించేందుకు ఈ కార్డు ఉపయోగపడుతుంది. అయితే, ఈ కార్డు పొందేందుకు చోక్సీ ఫోర్జరీ చేసిన ధ్రువీకరణ పత్రాలు అందించినట్టు అభియోగాలు ఎదుర్కొంటున్నాడు.  కాగా, డిసెంబర్ 2024లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో మాట్లాడుతూ చోక్సీ సహా పరారీలో ఉన్న నేరగాళ్లకు సంబంధించిన అప్పులను చెల్లించేందుకు రూ. 22,280 కోట్ల ఆస్తులను స్వాధీనం చేసుకోవడమో, అమ్మడమో జరిగినట్టు తెలిపారు.

## ప్రజావాణి కార్యక్రమంలో మరింత పారదర్శకమైన విధానాలను అమలు చేయాలి

మొదటి పేజి తరువాయి



మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో వారంలో రెండు రోజులు కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమంపై డా.బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి గారు సమీక్షించారు. ప్రజలు ఇప్పటివరకు సమర్పించిన అర్జీలు, వాటిల్లో పరిష్కారమైనవి, పరిష్కారానికి అధికారులు అనుసరిస్తున్న విధానాలను ముఖ్యమంత్రి గారు సమీక్షించారు. 2023 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు 117 సార్లు ప్రజావాణి నిర్వహించగా, అందులో 54,619 అర్జీలను ప్రజలు నమోదు చేసుకున్నారు. వీటిలో 68.4 శాతం (37,384) అర్జీలు పరిష్కారమయ్యాయని అధికారులు ముఖ్యమంత్రి గారికి వివరించారు. అర్జీల వివరాలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పారదర్శకంగా అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, వాటి అమలు పురోగతి పారదర్శకంగా అందరూ తెలుసుకునేందుకు వీలుగా ఉండేలా ఈ పోర్టల్ రూపొందించాలని సూచించారు.  వివిధ విభాగాలకు ప్రజావాణిలో ప్రత్యేక డెస్కులు ఏర్పాటు చేశామని, గల్ఫ్ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రవాసీ ప్రజావాణి ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. అర్జీదారులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అత్యవసరమైన అర్జీలుంటే అక్కడికక్కడే పరిష్కరిస్తామని, అంబులెన్స్ సదుపాయం కూడా ప్రజావాణి జరిగే రోజుల్లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.  ప్రజావాణి డ్యాష్ బోర్డు యాక్సెస్‌ను తనకు అందించాలని, తనకు లైవ్ యాక్సెస్ ఉండేలా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. తద్వారా తాను ఎక్కడ ఉన్నా ప్రజావాణి అర్జీల పరిష్కారం తీరును, ప్రజల నుంచి ఎలాంటి విజ్ఞప్తులు వస్తున్నాయో తెలుసుకునే వీలుంటుందని, అర్జీల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేయటం సులభమవుతుందని అన్నారు. ప్రజల వ్యక్తిగత భద్రతకు ఇబ్బంది లేకుండా అమల్లో ఉన్న చట్టాల ప్రకారం ఏయే సమాచారాన్ని గోప్యంగా ఉంచాలి, వేటిని ప్రజలకు అందుబాటులో ఉంచాలనేది ముందుగా సమీక్షించుకోవాలన్నారు. అధికారుల స్థాయిలో కమిటీ వేసి అందుకు సంబం ధించిన మార్గదర్శకాలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, పొన్నం ప్రభాకర్ గారు, ప్రణాళిక సం ఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గారు, ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్య గారితో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సర్కార్ కీలక నిర్ణయం.. మరో 44 వేల ఎకరాల భూ సేకరణకు సన్నద్ధం..

మొదటి పేజి తరువాయి

అభివృద్ధి కోసం ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. తూళ్లూరు, అమరావతి, తాడికొండ, మంగళగిరి మండలాలకు చెందిన పలు గ్రామాల రైతులు స్వయంగా ప్రభుత్వ అధికారులను కలసి, "అమరావతిని అభివృద్ధి చేయాలంటే మేము తోడ్పడతాం" అని స్పష్టం చేశారు.

అవసరాలు పెరిగినా, స్థలాభావంతో ఇబ్బందులు

ప్రస్తుతం రాజధానిలో అందుబాటులో ఉన్న భూమి కేవలం 2,000 ఎకరాలు మాత్రమే. కానీ ఒక్క గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌కే 4,000 ఎకరాల స్థలం అవసరం. ఇక అంతర్జాతీయ ప్రమాణాల మౌలిక సదుపాయాలు, ఐటి పార్కులు, ప్రభుత్వ కార్యాలయాల కోసం కూడా భారీ స్థలాల అవసరం ఉంది.

ఫేజ్-2 లో భాగమైన 11 గ్రామాలు - పూర్తి వివరాలు

సీఆర్డీఏ ఈ కొత్త దశలో నాలుగు మండలాల్లోని 11 గ్రామాల్లో భూములు సేకరించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. తూళ్లూరు మండలం: హరిచంద్రాపురం, వడ్డమాను, పెదపరిమి - 9,919 ఎకరాలు అమరావతి మండలం: వైకుంఠపురం, ఎండ్రాయి, కార్లపూడి, మొత్తడాక, నిడముక్కల - 12,838 ఎకరాలు తాడికొండ మండలం: తాడికొండ, కంతేరు - 16,463 ఎకరాలు మంగళగిరి మండలం: కాజా - 4,492 ఎకరాలు ఈ మొత్తం కలిపి 44,676 ఎకరాల భూమిని సమీకరించేందుకు సీఆర్డీఏ సన్నద్ధమవుతోంది.

భూముల వినియోగంపై స్పష్టత

ఈ కొత్త భూముల్లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్, స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు, రాజధాని ఔటర్ రింగ్ రోడ్ , ఇన్నర్ రింగ్ రోడ్ , మల్టీ నేషనల్ కంపెనీల స్థల కేటాయింపులు మొదలైన వాటికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. దీంతో అమరావతికి మరింత ప్రాధాన్యత పెరిగే అవకాశం ఉంది.

ప్రారంభం - రైతుల సహకారంతోనే

ప్రభుత్వం అభిప్రాయం ప్రకారం, ఎటువంటి బలవంతం లేకుండా, మెజారిటీ రైతులు ముందుకొచ్చిన గ్రామాలతో మొదటగా ఈ భూ సమీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇందుకోసం త్వరలోనే అధికార నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. రైతులకు ప్రోత్సాహక ప్యాకేజీలు, భవిష్యత్ రహదారి, విద్య, ఆరోగ్య మౌలిక సదుపాయాల ప్రణాళిక కూడా రూపొందిస్తున్నట్లు సమాచారం.

ఇప్పటి వరకు ఎంత భూమి?

గతంలో 29 గ్రామాల్లో 34,689 ఎకరాలు ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించిన సీఆర్డీఏ, ఇప్పుడు ఫేజ్-2 భూ సమీకరణతో అమరావతి విస్తరణకు మరో అడుగు ముందుకేస్తోంది.

కీలకం కానున్న అమరావతి



అమరావతి రీ-ఎంట్రీ ఈసారి రైతుల పునఃవిశ్వాసంతో, మౌలిక అవసరాలపై స్పష్టతతో కనిపిస్తోంది. కానీ గతంలో జరిగిన రాజకీయ అపోహలు, భూసేకరణ ప్రక్రియలపై జరిగిన విమర్శలు ఇప్పటికీ మిగిలే ఉత్కంఠగా ఉన్నాయి. ఈసారి రైతుల సహకారంతో, పారదర్శకతతో ముందుకెళితే - అమరావతి మరలా రాష్ట్ర అభివృద్ధికి కీలకం కావచ్చు.

## రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌కు బాబు, పవన్ నివాళులు

అమరావతి : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి. దేశ వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయనకు నివాళులర్పిస్తూ ట్వీట్లు చేశారు."ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది" అని భారతరత్న డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ అన్నారని, ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషి చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామన్నారు.భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా, స్వాతంత్రోద్యమ వీరుడిగా... ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని దేశసేవను స్మరించుకుందామని, దళితాభ్యుదయానికి అందరం పునరంకితమవుదామని చంద్రబాబు ట్వీట్ చేశారు. బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ప్రతి వర్గానికి సంక్షేమాభివృద్ధి ఫలాలు చేరేలా కృషి చేస్తామని తెలియజేస్తూ, ఆయన జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నానంటూ పవన్ ట్వీట్ చేశారు. ఆర్థికాంశాల కంటే సామాజికపరమైన అంశాలే వెనుకబాటుతనానికి కారణాలుగా ఉంటున్నాయని గ్రహించిన మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. తన జీవితానుభవాలు, ఉన్నత విద్య అందించిన విజ్ఞానం, సమసమాజ స్థాపన చేయాలనే తపనతో రాజ్యాంగ రూపకల్పన యజ్ఞం చేపట్టారన్నారు. గత పాలకుల హయాంలో డాక్టర్ సుధాకర్ అవమానకర పరిస్థితిని ఎదుర్కొని చనిపోయిన విషయాన్ని, కారు డ్రైవర్ సుబ్రమణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వైనాన్ని ఎవరూ మరువరని, ఈ ఘటనలు కేవలం ఉదాహరణలు మాత్రమేనన్నారు. కూటమి పాలనలో ఆయా వర్గాలకు భరోసా కల్పిస్తామని, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళతామని పవన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు

మొదటి పేజి తరువాయి

ఈ రిజర్వేషన్లు వర్తించవు అని కార్లిటీ ఇచ్చారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ  అమలు చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈ జీవో తొలి కాపీనీ మంత్రులు సీఎం రేవంత్ రెడ్డికి  సచివాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో మంత్రులతో కలిసి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..'ఎస్సీ రిజర్వేషన్లపై ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అమలు అవుతాయి. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ కు లోబడి ఎస్సీ రిజర్వేషన్లు అమలు అవుతాయి. ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల పై అందరికీ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకున్నాం. ఎస్సీ వర్గీకరణ పూర్తి అయ్యే వరకు నోటిఫికేషన్ ఇవ్వవద్దు అని అనాడు చెప్పాము. రేపు సబ్ కమిటీ ఉన్నతాధికారులతో నోటిఫికేషన్ ప్రక్రియపై భేటీ అవుతాయి. త్వరలోనే అన్ని నోటిఫికేషన్లు ఎస్సీ రిజర్వేషన్ల అమలుతో విడుదల అవుతాయి. 59 ఉప కులాలకు ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయడానికి వన్ మ్యాన్ జ్యుడిషియల్ కమిషన్ పని చేసింది. 50వేల వినతులను అక్తర్ కమిషన్ పరిశీలన చేసి ఎస్సీ రిజర్వేషన్లు మూడు కేటగిరీలుగా విభజన చేశారు. గ్రూప్ఏ-1, గ్రూప్‌బీ-9, గ్రూప్‌సీ-5 శాతంతో అసెంబ్లీలో చట్టం చేశాం. గవర్నర్ ఆమోదం తెలిపారు. మొత్తం ఇండియాలో సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఎస్సీ రిజర్వేషన్లను అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ. ఇందుకు సంబంధించి జీవీ-33 విడుదల చేశాము. యాక్ట్ 15తో మూడు భాషల్లో విడుదల చేశాం. జీవీ-9ను విడుదల చేశాం. రాబోయే రోజుల్లో ఎస్సీ రిజర్వేషన్లు ఎంత పెరిగితే ఆ స్థాయిలో రిజర్వేషన్లు అమలు చేస్తామని వ్యాఖ్యలు చేశారు.

### అణగారిన వర్గాల సంక్షేమం కోసం బాబాసాహెబ్ చేసిన పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకం: సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాధ్యం చేసిన అంబేద్కర్ రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి అని గుర్తుచేశారు. మహాశయుని ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం అవిరాళ కృషి చేస్తోందని చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరుతో నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్యను, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బాబాసాహెబ్ స్వప్నాలను నిజం చేయడానికి అందరూ కలిసి పాటుపడాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. 'ఎస్సీ వర్గీకరణ ద్వారా మూడు దశాబ్దాల పోరాట ఆకాంక్షలను నెరవేర్చడం, విద్యా, ఉద్యోగ, స్థానిక రాజకీయాల్లో బడుగు బలహీనవర్గాలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు చట్టరూపం ఇవ్వడం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ద్వారా పేదబిడ్డలకు నాణ్యమైన విద్య అందించాలని సంకల్పం తీసుకోవడం.. రైతుకు, రైతు కూలీలకు ఇందిరమ్మ భరోసాగా ఎకరాకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక భరోసా, పేదవాడి ఆకలి తీర్చడమే కాదు.. ఆరోగ్యం, ఆత్మగౌరవం కాపాడాలని సన్నబియ్యం పథకానికి శ్రీకారం, పేదల ఆత్మగౌరవ ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించడం, రైతు, పేదలకు భూమికి హక్కుపై భరోసా ఇస్తూ భూ భారతికి శ్రీకారం చుట్టడం.. అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రజా ప్రభుత్వం వేసిన కొన్ని అడుగులు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి.' అని సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

## దేశానికే ఆదర్శంగా గిగ్ వర్కర్ల చట్టం, మే డే నుంచి అమల్లోకి - సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సీఎంతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్? రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, జయేష్ రంజన్, సంజయ్? కుమార్? తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

గిగ్ వర్కర్ల బిల్లు

గిగ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత, బీమా సదుపాయం, ఇతర హక్కులను కల్పించేలా కార్మిక శాఖ తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్ ఫామ్ వర్కర్స్ బిల్లు ముసాయిదాను తయారు చేసింది. అందులో పొందుపరిచిన అంశాలను అధికారులు ఈ సమావేశంలో ముఖ్యమంత్రికి వివరించారు. గిగ్ వర్కర్ల బిల్లు ముసాయిదాకు పలు మార్పులు చేర్పులను సీఎం సూచించారు. కార్మికుల భద్రతకు ప్రాధాన్యమివ్వటంతో పాటు కంపెనీలు, అగ్రిగేటర్లకు మధ్య సమన్వయం, సుహృద్భావం ఉండేలా కొత్త చట్టం ఉండాలని సీఎం సూచించారు. ఈ బిల్లు ముసాయిదాను వెంటనే ఆన్ లైన్ లో అందుబాటులో ఉంచి, ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

4 లక్షల మంది గిగ్ వర్కర్లు

రాష్ట్ర వ్యాప్తంగా ఫుడ్ డెలివరీ, ట్రాన్స్ పోర్ట్, ప్యాకేజ్ డెలివరీల్లో దాదాపు 4 లక్షల మంది గిగ్ వర్కర్లు పని చేస్తున్నారని, అన్ని వర్గాల నుంచి సలహాలు, సూచనలు, అభ్యంతరాలను స్వీకరించాలని సూచించారు. వీటితో పాటు అధికారులు ఈ ముసాయిదాలో పొందుపరిచిన అంశాలపై తుది కసరత్తు చేయాలని, అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని ఈనెల 25వ తేదీ నాటికి బిల్లు తుది ముసాయిదాను సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. నిర్ణీత గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేసే అంతర్జాతీయ కార్మిక దినోత్సవమైన మే డే రోజున ఈ బిల్లును అమల్లోకి తెచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

గిగ్ వర్కర్లకు రూ.5 లక్షల ప్రమాద బీమా

గిగ్ వర్కర్లు, ప్లాట్ ఫామ్ వర్కర్ల భద్రతకు చట్టం తెస్తామని ఎన్నికలకు ముందే హామీ ఇచ్చిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. దేశంలోనే మొదటి సారిగా గిగ్? వర్కర్లకు ప్రమాద బీమాను అమలు చేశామని చెప్పారు. గిగ్, ప్లాట్ ఫామ్ వర్కర్లు మరణిస్తే రూ.5 లక్షల ప్రమాద బీమాను అందించేలా 2023 డిసెంబర్ 30న తమ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కొత్తగా అమలు చేసే చట్టం కూడా దేశానికి తెలంగాణ మార్గదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు.

## "నిప్పుతో చెలగాటం".. యూనస్‌కి హసీనా వార్నింగ్..

మొదటి పేజి తరువాయి

అబూ సయీద్‌ను చంపిన దానిపై కూడా ఆమె సందేహాలను లేవనెత్తారు. 8 నిమిషాల వర్చువల్ ప్రసంగంలో ఆమె యూనస్‌పై ధ్వజమెత్తారు. ఆదివారం ఆమె తన మద్దతుదారుల్ని ఉద్దేశించి మాట్లాడారు. బంగ్లాదేశ్ చరిత్ర, స్వాతంత్ర్య ఉద్యమం అవామీ లీగ్‌తో ముడిపడి ఉందని, యూనస్ వీటిని తుడిపెట్టాలని అనుకుంటున్నాడని ఆమె ఆరోపించారు.స్వాతంత్ర్య ఉద్యమకారుల జ్ఞాపకార్థం అన్ని జిల్లాల్లో తమ ప్రభుత్వం నిర్మించిన ముక్తి జోద్ధా కాంప్లెక్సులను తగలబెడుతున్నారని, మీరు నిప్పుతో చెలగాటం ఆడుకుంటే, అది మిమ్మల్ని కాల్చేస్తుందని ఆమె హెచ్చరించారు. బంగ్లాదేశ్‌ని నాశనం చేయాలనుకుంటున్న విదేశీ కుట్రదారులతో యూనస్ కలిపిపోయాడని ఆమె ఆరోపించారు. దేశాన్ని నాశనం చేయడానికి విదేశీ నిధుల్ని ఉపయోగిస్తున్నాడని, %దీచీ% (బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ) మరియు జమాత్-ఇ-ఇస్లామిలు అవామీ లీగ్ కార్యకర్తల్ని టార్గెట్ చేస్తూ, హత్యలకు తెగబడుతున్నారని అన్నారు. తమ పాలన ముగియడం బంగ్లాదేశ్ పరిశ్రమలకు షాక్‌ని ఇచ్చిందని, వేలాది కర్మాగారాలు మూతపడ్డాయని, అవామీ లీగ్‌తో సంబంధం ఉన్న కర్మాగారాలు కాలిపోయాయని, హోటళ్లు, ఆస్పత్రులు ప్రతీదాన్ని నాశనం చేస్తున్నారని యూనస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. '' చట్ట అమలు చేసే సిబ్బందిని బహిరంగంగా హత్య చేస్తే ఈ దేశం ఎలా నడుస్తుంది? యూనస్‌కు ఇది అర్థం కాలేదా? లేదా అతను దేశాన్ని వినాశనానికి నడిపిస్తున్నాడా? ఈ ఫాసిస్ట్ ఉగ్రవాది యూనస్ అధికారం కోసం దాహంతో మన దేశాన్ని నాశనం చేస్తున్నాడు" అని అన్నారు. షేక్ హసీనాను గద్దె దించేందుకు చెలరేగిన అల్లర్లలో విద్యార్థి కార్యకర్త అబూ సయీద్ మరణించిన ఘటనపై ఆమె సందేహాలు వ్యక్తం చేశారు. సయీద్ మరణంపై పోలీసులు, నిరసనకారులు విరుద్ధమైన వాదనలు చేశారని, దీనిపై హసీనా అనుమానం వ్యక్తం చేశారు. ఫిబ్రవరిలో, ఐక్యరాజ్యసమితి నిజనిర్ధారణ నివేదిక ప్రకారం, సయీద్ పోలీసులు "ఉద్దేశపూర్వకంగా చట్టవిరుద్ధంగా హత్య" చేయబడ్డారని పేర్కొంది. అయితే, పోలీసులుమెట ల్ బుల్లెట్స్ వాడలేదని, రబ్బర్ బుల్లెట్స్ వాడారని హసీనా చెప్పారు. ఈ కేసులో ఒక పోలీస్ ఉన్నతాధికారి నిజం చెప్పేందుకు ప్రయత్నిస్తే, అతడిని యూనస్ ప్రభుత్వం పదవి నుంచి తీసేసిందని ఆమె చెప్పారు. సయీద్ మృతదేహాన్ని వెలికితీసి మళ్లీ పోస్ట్‌మార్టం చేయాలని, మేము అతడిని చంపలేదని హసీనా చెప్పారు. కష్టపడి పనిచేసే బంగ్లాదేశీయుల కలల్ని యూనస్ తుడిచిపెట్టారని ఆమె ఆరోపించారు.

## కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

అటవీ భూముల్లో బుల్డోజర్లు నడుపుతుంది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజలకు నమ్మక ద్రోహం జరుగుతుంది. హిమాచల్ ప్రదేశ్‌లో ప్రజల ఆందోళనతో అభివృద్ధి కుంటు పడింది. కర్ణాటకలో విద్యుత్ నుంచి పాల వరకు, బస్సు కిరాయి వరకు అన్ని రేట్లు పెరుగుతున్నాయి. కర్ణాటక ప్రభుత్వం రేట్లు, పన్నులు పెంచింది. కాంగ్రెస్ కర్ణాటక ప్రభుత్వాన్ని అవినీతిలో నెంబర్ వన్ చేసింది. సత్యం ఆధారంగా, ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడుతూ బీజేపీ ముందుకు  వెళ్తోంది. వికసిత్ భారత్ కోసం బీజేపీ పనిచేస్తోందని పునరుద్ఘాటించారు.

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలపై వివాదం : ప్రకృతి నడుమ ప్రశాంతంగా ఉండే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో అలజడి రేగింది. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలపై వివాదం రేగింది. విద్యార్థులందరూ ఏకమై ఉద్యమం చేపట్టారు. విద్యార్థి సంఘాలు, విపక్షాలు వీరికి మద్దతు పలకడంతో ఈ వ్యవహారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యింది. చివరికి సుప్రీం కోర్టుకు చేరింది. అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు కేంద్ర సాధికార కమిటీ హెచ్‌సీయూలో వివాదాస్పద భూముల పరిశీలనకు వచ్చింది. ఈ తరుణంలో కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని మోదీ స్పందించారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఆయన ఆశయాలను నెరవేర్చే దిశగా యువత అడుగులు వేయాలి:తడుకుచందు**



(భారత్ రిపోర్టర్)నాయుడుపేట 14-4-25.నాయుడుపేట పట్టణంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏబీవీపీ నాయుడుపేట బ్యాక్ కన్వీనర్ తడుకు చందు ఆధ్వర్యంలో పరువుల విద్యార్థులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తడుకు చందు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భావి భారత పౌరుల భవిష్యత్తును తీర్చిదిద్దడం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ ఫలాలు అణగారిన వర్గాలకు అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.కుల వివక్ష, అంటరానితనం,లను రూపుమాపి సమసమాజ స్థాపన కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారని తెలియజేశారు.ఆయన ఆశయాలను నెరవేర్చే దిశగా యువత అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయం లో ఘనంగా డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



ములుగు ప్రతినిధి (భారత్ రిపోర్టర్)భారత రాజ్యాంగ నిర్మాత, దార్శనికుడు, అణగారిన వర్గాల హక్కులకు మార్గదర్శకుడు,డా . బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి జిల్లా ఎస్పీ డా. శబరీష్.పి ఐపిఎస్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చిన్న తనం నుండే కుల వ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి ఒక ప్రముఖ భారతీయ న్యాయవాదిగా ఆర్థిక శాస్త్రవేత్తగా రాజకీయ నేతగా సంఘ సంస్కర్తగా ఎదిగారని, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని, విదేశాలలో



విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అతి పెద్ద ప్రజస్వామ్య భారత రాజ్యాంగంను తన ఆద్వర్యంలో రచించి దిశ నిర్దేశం చేశారని, స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి నేటి యువతకు అదర్శంగా నిలిచిన మహానీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ములుగు డి.ఎస్పి రవీందర్, ఆర్. ఐ లు స్వామి, వెంకటనారాయణ, తిరుపతి, ఆర్ఎస్ఐలు సంపత్ రావు, కనకయ్య, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ఘనంగా నిర్వహించారు.



ములుగు ప్రతినిధి (భారత్ రిపోర్టర్)జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో భారతరత్న,నవభారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ శ్రీ స్వర్గీయ డా.ఎ.బి. ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతరత్న బాబాసాహెబ్ డా బి ఆర్ అంబేద్కర్ గొప్పతనాన్ని చాటి చెప్పారుమనం గానీ,అధికారులు గాని,రాజకీయ నాయకులు గానీ,ఎవరైన సమాజంలో ఒక ఉన్నతమైన స్థాయిలో ఉన్నామంటే దానికి కారణం భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగం వల్లనే అని చెప్పారు కానీ కొందరు అసమర్థ నాయకులు పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని రూపుమాపడానికి అంబేద్కర్ ని అవమానించే విధంగా మాట్లాడడం సిగ్గు చేటు అని అన్నారుదళిత సంఘాల నాయకులు,ఉద్యమ నాయకులు వారి సమస్యల గురించి మంత్రి సీతక్క కి వివరించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రంథాలయ చైర్మన్ ను కోరారు బావి తరాల భవిషత్ కోసం రాజ్యాంగాన్ని విద్యార్థులకు తెలియచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు నాయకులు ,డిమాండ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి. దళిత సంఘాల నాయకులు ,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు

# ములుగు జిల్లా భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు.




ములుగు ప్రతినిధి (భారత్ రిపోర్టర్) భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి ములుగు జిల్లా కన్వీనర్ కొత్త సురేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భాన్ని ఉద్దేశించి భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం మాట్లాడుతూ ములుగు నియోజకవర్గ, జిల్లా ప్రజలందరికీ 134వ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు .అంబేద్కర్ యొక్క కీర్తి ప్రతిష్టలు భారతీయ జనతా పార్టీ ఎల్లవేళలా గొప్ప స్థాయిని నింపుతున్నాయని అన్నారు. దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు అంబేద్కర్ యొక్క సేవలు యేనలేనివి అని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ దేశాలలో భారత రాజ్యాంగ యొక్క ఔన్నత్యాన్నీ తెలుసుకొని ముఖ్యమైన విషయాలు దేశానికి సంబంధించిన ప్రాథమిక సూత్రాలు ఆదేశిక సూత్రాలు భారత రాజ్యాంగంలో పొందపరచడం జరిగిందని అన్నారు ఆనాటి నెహ్రూ కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవహేళన చేసి కించపరిచే విధంగా అంబేద్కర్ ని చేశారని అన్నారు .కేంద్రమంత్రి న్యాయస్థానంగా ఉన్న అంబేద్కర్ ని రాజీనామా చేసే విధంగా నెహ్రూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని అన్నారు నెహ్రూ కాంగ్రెస్ కుటుంబానికి పనిచేసే వ్యక్తిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై పోటీ చేసి కమ్యూనిస్టులు కాంగ్రెస్లు ఏకమై అంబేద్కర్ ని ఓడించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాదా అని అన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అటుగడుగున అవమానించిన ఘనత చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని అన్నారు .శ్యామా ప్రసాద్ ముఖర్జీ ,పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆలోచన విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ కు అయన ఆలోచనలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం తగిన గౌరవం ఇస్తుందని అన్నారు. అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనీయకుండా ముంబై కి పార్థీవ దేహాన్ని తరలించి ఆ తరలింపుకయ్యే విమాన చార్జీలు బిల్లులు చెల్లించాలని అంబేద్కర్ సతీమణి కి బిల్లులు పంపిన నీచాతి నీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. అంబేద్కర్ కి భారతరత్న పురస్కారం అందజేసిన ఘనత భారతీయ జనతా పార్టీ అని అన్నారు .భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేయడంతో పాటు దళితుడైన రామ్ నాథ్ కోవిద్ ను ఆదివాసి ముద్దుబిడ్డ ద్రౌపతి ముర్మూ గార్లను రాష్ట్రపతి చేసిన ఘనత భారతీయ జనతా పార్టీదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ భూక్య జవహర్లాల్ , జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణారావు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవీంద్రాచారి , జిల్లా అధికార ప్రతినిధి దొంతి రెడ్డి వాసుదేవ రెడ్డి, జిల్లా కౌన్సిల్ నెంబర్ ఇమ్మడి రాకేష్ యాదవ్, జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజకుమార్ జిల్లా నాయకులు దొంతి రెడ్డి రవి రెడ్డి గాదం కుమార్ ములుగు మండల అధ్యక్షులు రాయించు నాగరాజు పేరబోయిన హేమాద్రి, ఏరువ పాపిరెడ్డి అజ్మీర కిషోర్ నాయక్, వేల్పకొండ రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ మళ్లీ జన్మిస్తే?

చిన్నంబావి మండలం (భారత్ రిపోర్టర్):" చిన్నంబావి మండలం (భారత్ రిపోర్టర్):"ఎవడు జన్మించెనని లోకమెంచు అట్టి జన్మ జన్మ తక్కిన జన్మ జన్మకాదు" అంటాడు ఒక కవి. నిరుపేద కుటుంబంలో 14వ సంతానంగా పుట్టి అవమానాల మధ్య పెరిగి, ప్రపంచవ్యాప్తంగా గౌరవించే స్థాయికి ఎదిగిన అంబేద్కర్ కారణ జన్ముడు కాక మరి ఏమవుతాడు? అంబేద్కర్ జీవితం త్యాగ మయం, కర్మ మయం,తపోమయం. ప్రతి అడుగు ఆదర్శనీయం, అనుసరణీయం. 20వ శతాబ్దపు మహా మేధావి, కరుణా హృదయుడు అంబేద్కర్ మళ్ళీ జన్మిస్తే ఏం ఆలోచించేవాడు? ఏం చెప్పేవాడు? ఏం చేసేవాడు? ఆలోచన, మాట, పని ఒక్కటై త్రికరణశుద్ధిగా చేసే వాళ్లే మహనీయులు కదా! అలాంటి మహనీయుడు అంబేద్కర్ మళ్ళీ జన్మిస్తే ఎలా ఉంటుందో? అంబేద్కర్ అంతరంగంలోకి తొంగిచూసి తెలుసుకుందాం.అంబేద్కర్ సమాజాన్ని జాగృతం చేయడానికి చదివించు-సమీకరించు-సంఘటించు అను 3సూత్రాలు ఇచ్చాడు ఇందులో ప్రథమ ప్రాధాన్యత విద్య సముపార్జనకే. ప్రతి పౌరునికి విద్య అందుబాటులో ఉన్నప్పుడే సమాజాభివృద్ధి సాధ్యమని ప్రత్యక్ష జీవితం ద్వారా నిరూపించాడు. అంబేద్కర్ మళ్ళీ పుడితే విద్య సరళీకృతంగా మారి, అందరికీ చేరువ అయినందుకు సంతోషిస్తాడు. తన ప్రేరణతో ఉన్నత చదువులు చదివిన ఎంతోమందిని చూసి సంబరపడి పోయేవాడు. విజ్ఞానవంతులై సమాజానికి సేవలు అందిస్తున్న పౌరుల్ని, శాస్త్రవేత్తలని, మేధావులని, సామాజికవేత్తలని చూసి గర్వించేవాడు. అంబేద్కర్ మళ్ళీ పుడితే ప్రభుత్వ వనరులను వినియోగించుకుంటూ విశ్వవిద్యాలయాలలో తిష్టవేసి 'దేశాన్ని ముక్కలు చేస్తాం' అనే దేశ ద్రోహుల మాటలు విని గుండె బరువెక్కిపోయేది. రిజర్వేషన్లు పొంది అభ్యుదయం సాధించాక, మరలమరల -తరతరాలు రిజర్వేషన్ల లబ్దిని పొందుతున్నవారిని చూసి, కింది వారికి అవకాశం ఇవ్వకుండా అణగ తొక్కుతున్న వారిని చూసి మథనపడేవారు.రెండవ సూత్రమైన సమీకరించు సూత్రాన్ని అనుసరించి జీవిత కాలమంతా తనవారిని తన వైపుకి సమీకరించుకోవడంలో అంబేద్కర్ విజయం సాధించాడు. ఆయన మళ్ళీ పుడితే తాను అందించిన ప్రణాళిక ప్రకారం బడుగు జనాలు ఒక్కటై ప్రశ్నించే తత్వం అలవర్చుకున్నందుకు ఆనందపడేవాడు. కులతత్వాన్ని ఎదుర్కొనేందుకు సామాజికంగా వచ్చిన చైతన్యం చూసి సంతోష పడేవాడు. అంబేద్కర్ మళ్ళీ పుడితే?- అంబేద్కర్ వారసులం అని కులంకుళ్ళు లో మునిగితేలుతున్న సోదర జాతిని చూసి అసహ్యించుకునేవాడు. ఓట్ల కోసమే సమీకరించు సూత్రాన్ని వాడుకుంటున్న నాయకుల్ని చూసి ఏవగించుకుంటాడు.మూడవ సూత్రమయిన సంఘటితం చేయటానికి ఆధారం స్వేచ్ఛ, సమానత్వ, సౌభ్రాతృత్వాలు. వీటి ఆధారంగా 5 లక్షల మంది అనుచరులతో దీక్షా భూమిలో బౌద్ధధర్మం స్వీకరించటమే అంబేద్కర్ సంఘటన కార్యానికి తొలి అడుగు. అంబేద్కర్ మళ్ళీ జన్మిస్తే బౌద్ధాన్ని తీసుకొని అహింస మార్గంలో పయనిస్తున్న వారిని చూసి సంతోషపడేవారు. హిందూ సమాజంలో వస్తున్న మంచి పరిణామాల్ని చూసి ఆనందపడేవారు. అంబేద్కర్ మళ్ళీ పుడితే సంఘటన కు బదులు విఘటన మార్గంలో నడుస్తూ సమాజాన్ని చీల్చుతున్న వారిని చూసి బాధపడేవారు. అహింసకి బదులు మేము గొడ్డు కూర తింటాం, మా జోలికొస్తే కేసులు పెడతాం అంటూ కులం పేరుతో రెచ్చగొడ్తున్న విద్యావంతుల్ని చూసి తలదించుకునేవాడు.

## అంబేద్కర్ ఏం చెప్పేవాడు?

అంబేద్కర్ మళ్ళీ జన్మిస్తే హిందూ సాంఘిక వ్యవస్థ పునర్నిర్మాణం కోరుకున్నవాడు కాబట్టి, హిందుత్వంలో భాగం అయిన బౌద్ధమతాన్ని తీసుకునేలా చెప్పేవాడు. కులతత్వానికి ఆధారభూతమయిన కొందరి ఆధిపత్య ధోరణుల నుండి హిందువులు విముక్తం కావాలని పిలుపునిచ్చేవాడు. వివిధ వ్యసనాలకి బానిసలు గా మారిన ప్రజల్ని విడిచిపెట్టండని చెప్పేవాడు. అంతర్గత శత్రువుల పట్ల జాగరూకులుగా ఉండాలని కోరేవాడు. సమానతా సిద్ధాంతాన్ని విస్తృత పరచే బోధలు అందించేవాడు.

## అంబేద్కర్ ఏం చేసేవాడు?

అంబేద్కర్ మళ్ళీ జన్మిస్తే భారతీయుణ్ణి అనే భావన గుండెలోతుల్లో నుంచి వచ్చేలా భారత్ మాతా కీ జయ్ అనే నినాదానికి కూడా చట్టం చేసేవాడు. నా దేవుడే అసలైన దేవుడు, గొప్ప దేవుడు అనే దురభిమానం పోగేట్టేందుకు చర్యలు చేపట్టేవాడు. నా దేవుణ్ణి నమ్ముకుంటేనే మోక్షం, లేకుంటే నరకం అనే బోధనల నుండి సమాజాన్ని రక్షించేవాడు. మత సామ్రాజ్యం విస్తరించాలనే మతబోధనలు చేయకుండా చట్టం చేసేవాడు. స్థలాలు ఆక్రమించండి అని, గుంపులుగా తిరగండి అని, అమ్మాయిలని వలలో వేసుకోండి అనే శిక్షణల్ని నాశనం చేసే వ్యవస్థ తెచ్చేవాడు. దేవుని నమ్మని వారికి భూమిపై స్థానం లేదు, వాళ్ళని చంపేయాలనే బోధనలు పోయేలా చర్యలు చేపట్టేవారు. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు అని తేడా లేకుండా హలాల్ ఉన్నా, లేకున్నా విందు భోజనాల్లో పాల్గొనేలా చేసేవారు. ప్రార్థన ఆలయాల పైన దద్దరిల్లేటట్లు మైక్ ల సౌండ్ లు ఉండకుండా చేసేవాడు. ప్రధాన రహదారులపైనే ఉన్న, అభివృద్ధికి అడ్డంగా ఉండే దేనినైనా తొలగించె చట్టాలు తెచ్చేవాడు.

దేశం మీద దండెత్తి వచ్చిన విదేశీయులందరిని, అన్ని మతాల వాళ్ళు శత్రువుగానే చూడాలనే భావాన్ని ప్రచారం చేసేవాడు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహాపురుషులు అందరిని తమ దేశనాయకులు అందరు గౌరవించాలని నేర్పేవారు. దేశంలోని అణువణువు, కణకణం ప్రతీది పవిత్రంగా అన్ని మతాల వాళ్ళు ఆరాధించాలని చెప్పేవారు. దేశాన్ని కలిపి ఉంచే ప్రతి పనికి మతాలకు అతీతంగా చేసే నూతన చట్టాల రూప కల్పన చేసేవాడు. వందేమాతరం, జన గణమన గీతాలు అన్ని ప్రార్థన ఆలయాల్లో పాడేలా చర్యలు చేపట్టేవారు. జనవరి 26, ఆగష్టు 15 న అన్ని ప్రార్థన ఆలయాల్లో జెండా ఆవిష్కరణ చేసే కొత్త చట్టం చేసేవారు. మానవ హక్కుల సంఘాలు అందరి కోసం పని చేసే విధంగా మార్పు చేసేవారు. రాజ్యాంగ ప్రవేశిక అన్ని ప్రార్థన ఆలయాల్లో అంటించి, నేర్పించెట్లు చూసేవారు.

## అంబేద్కర్ జాతీయనాయకుడు

అంబేద్కర్ మళ్ళీ పుడితే ఊరూరా తన విగ్రహాలు చూసి భయపడేవాడేమో!? నా విగ్రహాలు అయితే పెట్టారు, కాని నా జీవితాన్ని సరిగా అర్థం చేసుకోలేదెవరు? అని ముక్కున వేలేసుకునేవారేమో అన్పిస్తుంది. అంబేద్కర్ ఉత్సవ విగ్రహం కాదు, కుహనా రాజకీయ నాయకుడు కాదు అంతకంటే కాదు. అంబేద్కర్ ఓ జాతీయ నాయకుడు ఆయన ఓ ప్రేరణాశ్రోతస్సు, ఆయన ఓ స్ఫూర్తి కణం. అందుకే అంబేద్కర్ ని అర్థం చేసుకుందాం. ఆయన అంతరంగాన్ని తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. అంబేద్కర్ కొందరివాడు కాదు, ఆయన అందరి వాడు. అందుకే నా అందరివాడు కవితతో ముగిద్దాం....అంతరాల భారత సౌధానికి సమరసత సోపానాలు నిర్మింపగ హిందూజాతికి అభినవస్మృతికర్తవై అందించిన నీ ఆదర్శం అనుసరణీయం

## ఓ అంబేద్కర్ డా

## అంబేద్కర్ చేసిన కొన్ని హెచ్చరికలను ఈ సందర్భంగా జ్ఞాపకం చేసుకోవాలి...

భారతదేశంలో కమ్యూనిజాన్ని మనం పెరగ నివ్వకూడదు అని చెప్పారు. కమ్యూనిస్టులు తమ రాజకీయ లాభాల కోసం కార్మికులను ఎట్లా ఎర్రగా వాడుకుంటున్నారో అంబేద్కర్ వివరించారు. కమ్యూనిజాన్ని నిరోధించాలని గట్టిగా చెప్పారు. ఈ విషయం మనకు దత్తోపంత్ జీ అంబేద్కర్ గురించి వ్రాసిన పుస్తకంలో చాలా స్పష్టంగా కనబడుతుంది, అంబేద్కర్ దత్తోపంత్ జీ తో" కమ్యూనిజానికి దళితులకు మధ్య నేను ఒక ఇనుప గోడ గా నిలబడతాను, మిగతా సమాజానికి కమ్యూనిజం కు మధ్య మీరు ఇనుప గోడలాగా నిలబడాలని" సూచించారు. కమ్యూనిజం గురించి అంబేద్కర్ కు ఎంత స్పష్టత ఉందో మనకు అర్థమవుతుంది.

## అంబేద్కర్ రచించిన "థాట్స్ ఆన్ పాకిస్తాన్" గ్రంథంలో ముస్లిం మనస్తత్వాన్ని ఎంతో చక్కగా విశ్లేషించారు.

ముస్లిములు భారత దేశంలో ఉంటూ ఈ దేశాన్ని ద్వేషించటం కంటే ఈ దేశం బయట ఉండి వ్యతిరేకించటం ఎంతో మేలు అని చెప్పారు. అందుకే దేశ విభజన సమయంలో ఈ దేశంలో ఉన్న ముస్లిములనందరిని పాకిస్థాన్ కు పంపించి వేయాలని, విడిపోయిన భూభాగంలో ఉన్న హిందువులనందరిని భారతదేశం తీసుకుని రావాలని చెప్పిన ఒకే ఒక వ్యక్తి అంబేద్కర్. అప్పటి నాయకుల అనాలోచిత వ్యవహారం ఈ దేశానికి ఎంతో నష్టం చేసింది లక్షల మంది సంహరించబడ్డారు కోటి మంది ప్రజల మార్పిడి జరిగింది, ఇంతటి విధ్వంసాన్ని నిలువరించేందుకు ఎవరూ ఏమీ చేయలేకపోయారు, అస్పష్టమైన ఆలోచనలు ఎంతటి విధ్వంసాన్ని సృష్టిస్తాయో విభజన చరిత్ర చెప్పే పాఠం, దానికి ఇప్పటికే ఎంతో మూల్యం చెల్లించుకున్నాము, ఇంకా చెల్లించుకొంటూనే ఉన్నాము.ముగింపు: మన హిందూ సమాజంలో కాలదోషం పట్టిన అనేక వాదనలు వివాదాలకు విద్వేషాలకు కారణ అవుతున్నాయి, ఆ వివాదాలతో ఈ దేశాన్ని చీల్చేందుకు సమాజంలో విద్వేషాలు నిర్మాణం చేసేందుకు అనేక శక్తులు పనిచేస్తున్నాయి, ఆ శక్తులు కూడా నిమ్న వర్గాల ప్రజలను లక్ష్యంగా చేసుకుని పనిచేస్తున్నాయి, దానికి వాళ్లకు ఒక ఐకాన్ గా అంబేద్కర్ పేరు ను వాడుకొంటున్నారు. అంబేద్కర్ వివిధ సందర్భాలలో అప్పటి అవసరాలకు మాట్లాడిన విషయాలకు వక్ర భాష్యం చెబుతూ దళిత వర్గాలను రెచ్చగొడుతున్నారు, వాటిలో ఒకటి అంబేద్కర్ బౌద్ధ మతం స్వీకరించిన సమయంలో ఈ దేశంలోని దేవీ దేవతలను పూజించ వద్దని చెప్పాడని కొందరు ప్రచారం చేస్తున్నారు.ఈ దేశ సమైక్యతకు నష్టం కలిగించే కమ్యూనిజం మొదలైన సిద్ధాంతాలను అంబేద్కర్ చాలా స్పష్టంగా వ్యతిరేకించారు, తీవ్రంగా హెచ్చరించారు, ఆ సిద్ధాంతాల వాళ్లే ఈరోజు దళితులను గందరగోళంలో పడేసేందుకు అంబేద్కర్ పేరును వాడుకుంటున్నారు. ఈ దేశంలో ముస్లింలు, క్రైస్తవులు, కమ్యూనిస్టులు, మావోయిస్టులు, ఉదారవాదులు అనేకమంది దళితులను హిందూ సమాజం నుంచి వేరుచేసే షడ యంత్రం నడిపిస్తున్నారు. ఆ శక్తుల వాదనలను పటాపంచలు చేయాలి. ఈ దేశంలో జన్మించిన అంబేద్కర్ మొదలైన అనేకమంది జాతీయ మహా పురుషులు ఆశించిన దేశ సమైక్యతను సాధించేందుకు మనం ప్రతినబూన వలసిన అవసరం ఎంతో ఉన్నది. ఈ దిశలో ప్రయత్నం చేయడమే అంబేద్కర్ కు మనం సమర్పించే నిజమైన నివాళి అవుతుంది.

**భారత్ న్యూస్ రిపోర్టర్ మేకల శేఖర్ యాదవ్.**



# భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించినటువంటి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి

భారత రాజ్యాంగ రూపశిల్పి దేశ స్వాతంత్ర్య సాధనకు భారతీయులందరినీ ఏకం చేసినా గొప్ప యోధులు భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి

**హాజరైన రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు**



చిన్నంబావి మండలం (భారత్ రిపోర్టర్):ఈరోజు రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల దిక్సూచి అపర మేధావి మరియు జ్ఞాని అయిన మన డా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చిన్నంబావి చౌరస్తా లో వివేకానంద హైస్కూల్ విద్యార్థులు అంబేధ్కర్ పాటకు నృత్య ప్రదర్శన చేయడం జరిగింది. తదా అనంతరం అంబేధ్కర్ విగ్రహానికి మన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు పూల మాల వేసి నమస్కరించడం జరిగింది. అలాగే ఈరోజు చిన్నదగడ గ్రామంలో అంబేద్కర్ నూతన విగ్రహం ఆవిష్కరణ చేసిన ప్రియతమ నాయకుడు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు విగ్రహా ఆవిష్కరన అనంతరం పూల మాల వేసి నమస్కరించిన జూపల్లి మాట్లాడుతూ... సామాజిక అసమానతలను రూపుమాపేందుకు ఎన్నో అవమానాలు కులవివక్షతను ఎదుర్కొని దేశంలో ఎన్నో సంఘసంస్కరణలకు ఆద్యం పోసి వెలివాడలనుంచి దేశానికె రాజ్యాంగాన్ని అందించిన గొప్ప దార్శనికుడు బడుగు బలహీన వర్గాల బహుజన బంధావుడు డా.బీఆర్ అంబేద్కర్ నేటి తరం వారి స్ఫూర్తి త్యాగాలను ఆదర్శంగ తీసుకొని కులవివక్షతకు కుల నిర్మూలనకు అగ్రవర్ణాల అణచివేతకు వ్యతిరేకంగా ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైన వున్నదని ఆశిస్తు ఎత్తైన విగ్రహాలు నెలకొల్పి జయంతులు,వర్ధంతుల సందర్భంలో మాత్రమే గుర్తుచేసుకునే ఒరవడిని కాకుండా వారి స్ఫూర్తిని చరిత్రను బావితరాలకు అందించేందుకు కృషిచేయాలని రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మేధావి వారిని కేవలం జయంతి సందర్భంగా మాత్రమే గుర్తుచేసుకుని మర్చిపోవడం కాదు ప్రతి పౌరుడు ఆయన ఆశయాలను కొనసాగించాలని, ఆయన చూపిన సన్మార్గాన్ని అనుసరించాలని తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్, సింగల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి మాజీ సర్పంచ్ జంగా బీచుపల్లి యాదవ్, మండల మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ సీనియర్ నాయకులు మరియు యువ నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి,



చిన్నంబావి మండలం (భారత్ రిపోర్టర్):ఈరోజు పెబ్బేరు మండలం కొత్త సుగూరు గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భూత్ అధ్యక్షుడు నరేష్ అధ్యక్షతన మండల అధ్యక్షుడు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఏప్రిల్ 14న దేశం మొత్తం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిర్వహిస్తుంది, అంబేద్కర్ బాల్యంలో చదవడం, రాయడంలో చాలా వేగంగా ఉండేవారు. ఈ విషయాన్ని చూసి.. టీచర్లు మెచ్చుకునేవారు. అంబేద్కర్ గొప్ప పండితుడు, ప్రజలకు ఏం కావాలో ఆయనకు బాగా తెలుసు. అంబేద్కర్ బాల్యంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. కానీ పట్టుదలతో చదివారు.భారత రాజ్యాంగాన్ని రచించడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన చెప్పిన మాటలు.. తరతరాలకు ఆదర్శం.ఆయనకు ఘనంగా నివాళులర్పించి బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం గురించి గ్రామ



ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బిజెపి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్ జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి జిల్లా ఎండోమెంట్ ధార్మిక సెల్ కోకన్వీనర్ భగవంతు యాదవ్ మండల ఉపాధ్యక్షులు దేవేందర్ నాయుడు పెబ్బేరు మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు నరసింహనాయుడు కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గోవిందు నాయుడు యువ మోర్చా నాయకులు సుధీర్ రెడ్డి రంగాపురం గ్రామ బిజెపి నాయకులు గోవిందు నాయుడు గ్రామ కార్యకర్తలు నాయకులు మరియు గ్రామ ప్రజలు బాబా సాహెబ్ అంబేద్కర్ కి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

భారత్ RNI.APTEL/16364/2023 BHARATH REPORTER రిపోర్టర్

మంగళవారం-15-ఏప్రిల్-2025

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి,జ్యోతిరావు పూలే బీసీ సంఘం ఆధ్వర్యంలో

## రాష్ట్ర బీసీ సంఘంవ్యవస్థాపకులు వాకిటి ఆంజనేయులు



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి (భారత్ రిపోర్టర్):న్యాయ కోవిదుడ ంరాజనీదతిజ్ఞులుసంఘసంస్కర్తసామాజిక అణగారినవర్గాల ఆశాజ్యోతిభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్నడాక్టర్ బాబాసాహెబ్అంబేద్కర్ గారి134 వ జయంతి ఉత్సవాలను మహాత్మ జ్యోతిరావ్ పూలే బీసీ సంఘం ఆధ్వర్యంలోఘనంగానిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వాటికి ఆంజనేయులు పూల వేసి నివాళులర్పించారు అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ దళిత జాతి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు అగ్రవర్ణాల దోపిడీ చేతికి ముంత ముడ్డికి చీపురు కట్టుకొని బాధలు అనుభవిస్తున్న సమాజంలో జీవిస్తూ తరగతి గదిలోకి రానివ్వకుండా తోటి విద్యార్థులు సామాజికంగా అవహేళనకు గురై ఎన్నో బాధలు అనుభవించి ప్రస్తుత సమాజంలో ఎందరు వ్యతిరేకించినప్పటికీ భారత రాజ్యాంగం ద్వారా శూద్రులకు అతిశూద్రులకు న్యాయం కల్పించిన దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా కల్పించినటువంటి రిజర్వేషన్స్ అందరికీ అమలు అయినావని అలా అమలు అయిన వాళ్లకు రిజర్వేషన్లు తొలగించాలని కొంతమంది చెప్పుకుంటూ ఉంటారు అది ఎంతవరకు న్యాయము తెలుసుకోవాల్సిన అవసరం ఉంది భారత రాజ్యాంగం ని రచించడం ముఖ్య ఉద్దేశం ఏమిటంటే శూద్రులు అతి శూద్రులు సామాజిక బహిష్కరణకు, సమ సమాజ స్థాపనలో ఆర్థిక వనరులు లేక క్షీణిస్తున్న సందర్భంలో వారందరికీ సమానయోగ్యత కలగాలంటే సమసమాజ స్థాపన సామాజిక న్యాయం జరిగినప్పుడు మాత్రమే వారికి మేలు చేకూరుతుంది అనే ఉద్దేశంతో రచించాడు అది తెలివని చాలామంది రిజర్వేషన్లపై తప్పుడు సమాచారాన్ని అందిస్తూ నేటి యువతను పెడదోవలు ప ట్టిస్తున్నారు. మనమందరం నిజాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. తర్వాత మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసరి శ్రవణ్ కుమార్ నివాళులర్పించి మాట్లాడుతూ నేటి సమాజంలో మహాత్ములు ఉన్నారంటే జ్ఞాన ప్రబోధం చేసిన వారిలో నిమ్నజాతులన్నింటికీ మేలు చేకూరేలా రిజర్వేషన్స్ రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక దర్శనికుడు ఆయన రచించిన రాజ్యాంగమే ఒక వేల లేకపోతే ఈరోజు శూద్రులు అతిశూదులు అనుభవిస్తున్న కొద్ది పాటి రాజ్యాధికారం ఉండేది కాదు. అది గ్రహించని చాలామంది ఈ మహానుభావుడిని విమర్శిస్తుంటారు. దేశం బాగుపడాలంటే సమ సమాజ స్థాపన జరగాలంటే అందరికీ సమాన హెూదా దక్కాలి అలాంటప్పుడు మాత్రమే అందరూ ఏకమయే అవకాశముంటుందని కనుక ఇప్పటికైనా యువత ఆలోచించ వల్సిందిగా కోరారు ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గుంటీ రఘు కృష్ణ మండల అధ్యక్షుడు రాజు, విభీషణ్, జకరయ్యా, వెంకటేష్, రాజు సార్, బజరంగ్దళ్ రమేష్, భీమేష్ గుంతలి ఆంజనేయులు మంగలి రవికుమార్ ఉప్పరి నర్సింలు ఉప్పరి రాజు నాసిర్ హుస్సేన్ వీరేష్ గుంతలి ప్రవీణ్ కావలి వెంకటేష్ రహమత్ నరసింహులు టెంట్ హౌస్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి (భారత్ రిపోర్టర్):భారత రత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఉదయం స్థానిక అంబేద్కర్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డి.సి.సి.బి. చైర్మన్ మామిళ్ళ పల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, ఇతర సంఘ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం స్థానిక దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి సభలోఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకోవాలని, బడుగు బలహీన వర్గాల పేద పిల్లలు బాగా చదువుకొని సమాజంలో ఉన్నత శిఖరాలను అందుకోవడమే అంబేద్కర్ ఆశయ సాధన అని గుర్తు చేశారు. బి.ఆర్ అంబేద్కర్ మహనీయుడనీ, వంద సంవత్సరాల క్రితమే భారత దేశం ఎలా ఉండాలి, చట్టాలు ఏ విధంగా ఉండాలి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు బాటలు వేశారని కొనియాడారు. ప్రతి ఒక్కరు చదువుకోవాలి, అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు. ఎంతోమంది పోరాటాల అనంతరం ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు నుండి తీర్పు వెలువడిన వెంటనే తెలంగాణ రాష్ట్రంలో ఒక కమిటీని వేసి వర్గీకరణ పై నేడు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు.వనపర్తి పట్టణంలోని నల్ల చెరువుకు అంబేద్కర్ పేరు పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఎక్కడ హరిజన వాడలు, హరిజన పాఠశాలలు అని పేరు లేకుండా వాటిని అంబేద్కర్ వాడలు, పాఠశాలలు అని నామకరణం చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలో అంబేద్కర్ విగ్రహం గొప్పగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని విద్యలో అందరికీ సమాన, ఉన్నత అవకాశాలు కల్పించేందుకు వనపర్తిలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. విశ్రాంత ఐ. ఏ.ఎస్ సూచనల మేరకు ప్రతి ఒక మండలంలో కార్పొరేట్ స్థాయిలో ఒక గొప్ప పాఠశాలను ఏర్పాటు చేసి చుట్టు పక్కల గ్రామాల నుండి విద్యార్థులను తరలించే విధంగా చర్యలుతీసుకోవడం,జరుగుతుందని తెలియజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేన రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఏ ఒక్క కులానికో, మతానికో దేవుడు కాదని, ప్రతి ఒక్కరికి దేవుడని కొనియాడారు. ప్రతి పేదవారికి న్యాయం జరగాలని, సమాన హక్కులు కల్పించాలని అంబేద్కర్ కలలు కన్నాడని అన్నారు. అందుకే ప్రతి ఇంటికి అంబేద్కర్ ఆశయాలను తీసుకువెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ లండన్ యూనివర్సిటీ నుంచి ఎకనమిక్ లో డాక్టరేట్ పొందిన తొలి భారతీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. పింగళి వెంకయ్య జాతీయ పతాక రూపకల్పన కమిటీలో సభ్యునిగా ఉన్న అంబేద్కర్ జాతీయ పతాకం మధ్యలో అశోక చక్రం ఉండే విధంగా చూడటంలో అంబేద్కర్ ముఖ్య భూమిక పోషించాడని గుర్తు చేశారు.విద్యార్థులు ప్రతి ఒక్కరు కనీసం పోస్ట్ గ్రాడ్యూట్ వరకు చదువుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు మరింత అభివృద్ధి సాధించి తమ జీవన విధానాన్ని మార్చుకోవాలని కోరారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడవడమే ఆయనకు నిజమైన నివాళి అని సూచించారు. అనంతరం కుల సంఘం నాయకులను శాలువాలతో,సత్కరించారుఅదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డి.సి.సి.బి చైర్మన్ మామిళ్ళ పల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంధం గట్టయ్య, ఉపాధ్యక్షుడు భోజరాజు, ఈ.డి. ఎస్సీ కార్పొరేషన్ అధికారి మల్లికార్జున, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్, కుల సంఘాల నాయకులు గంధం నాగరాజు, కిరణ్ కుమార్, బోయ వెంకటేష్, రాజారాం, కేశవులు, మహేష్, అక్కమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జార్జిరెడ్డి ఆశయ సాధనకై పోరాడుదాం బి. భాస్కర్ పి డీ ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు




మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి (భారత్ రిపోర్టర్): ఉస్మానియా యూనివర్సిటీ అరుణతార పిడిఎస్యు వ్యవస్థాపకులు జార్జి రెడ్డి 53వ వర్ధంతి సందర్భంగా మక్తల్ పట్టణ కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి జార్జి రెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ అధ్యక్షతవహి ంచగారాష్ట్రఉపాధ్యక్షుడు బి భాస్కర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్. సంధ్య పాల్గొనిమాట్లాడడం జరిగింది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు అందించాల్సిన విద్యను కార్పొరేట్ ప్రైవేట్ శక్తులకు ప్రభుత్వ విద్యను అప్పనంగా అప్పజెప్పి పేద విద్యార్థులకు అందని ద్రాక్షలా మిగిల్చారు. కేంద్ర ప్రభుత్వం విద్యను మొత్తం కూడా కాషాయకరణ చేసేందుకే నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొని వచ్చింది. శాస్త్రీయమైన ఆలోచనలు విద్యార్థులకు రేకెత్తించకుండా పురాణాల పేరుతో విద్యార్థుల మెదులను మూఢవిశ్వాసాలతో నింపేందుకు తీవ్రమైన కృషి చేస్తున్నది.కామ్రేడ్ జార్జి రెడ్డి శాస్త్రీయమైన విద్య విధానం కావాలని పేదోడికైనా పెద్దోడికైనా ఒకే రకమైన విద్య ఉండాలని ఆశించాడు ఆశించడమే కాకుండా పేద విద్యార్థులను పోరాటాలలో ఇముడించడం జరిగింది. జార్జి రెడ్డి యొక్క ఆశయ సాధనకై విద్యార్థులంతా చైతన్యవంతులై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్య వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు పసిగడుతూ ప్రశ్నించాలని జార్జిరెడ్డి అడుగుజాడలో ముందుకు నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు చంద్రశేఖర్ నాయకులు. పౌర్ణమి, స్వాతి, భవాని, పరశురాం, బాలరాజు, నాని, వెంకటేష్, గోపి,రవి, తదితరులు పాల్గొన్నారు




# రైతులు పండించిన వరి ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని ప్రభుత్వం ఇస్తున్న క్వింటాకు 500 రూ"ల బోనస్ లబ్ది పొందాలి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిది (భారత్ రిపోర్టర్):సోమవారం ఉదయం శ్రీనివాసపురం గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి తో కలిసి ప్రారంభోత్సవం చేశారు.కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు.రైతులు పండించిన ప్రతి వరి ధాన్యపు గింజను ప్రభుత్వం మద్దతు ధర తో కొనుగోలు చేస్తుందని తెలియజేశారు. సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 మద్దతు ధర ఇవ్వడం జరుగుతుందని అందువల్ల రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆర్డీఓ సుబ్రమణ్యం, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి, మాజీ ఎంపిపి కిచ్చా రెడ్డి, మాజీ ఎంపిపి శంకర్ నాయక్, రైతులు పాల్గొన్నారు.



# జనసేన పార్టీ ఆధ్వర్యంలో అంబేత్కర్ 134 వ జయంతి వేడుకలు



వెలేరుపాడు : ( భారత్ రిపోర్టర్ ):వెలేరుపాడు:మండలంలో జనసేన పార్టీ కార్యాలయం మండల అధ్యక్షులు గణేశుల. ఆదినారాయణ ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134, వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముందుగా మండల జనసేన నాయకులు అంబేత్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు ఆదినారాయణ మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త, బడుగు వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషి చేసిన మహనీయుడు, డాక్టర్ అంబేత్కర్ అని అన్నారు.ఆయన ప్రముఖ న్యాయవాది గా,ఆర్థిక శాస్త్రవేత్తగా,రాజకీయ నేతగా గొప్ప సంగ సంస్కర్త అని అన్నారు.అంటరానితనం, కులనిర్మూలన కోసం ఎంతో కృషి చేశారు.దళితుల సామాజిక హక్కులు భారత దేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారు.లండన్ విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవన్ని పొందారు.అదేవిధంగా 1990 లో భారత ప్రభుత్వం ఆయన సేవలకు గుర్తింపుగా అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న మరణనంతరం పొందారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పోట్ల. మోహన్ దొర, దేవిరెడ్డి. సుధాకర్, మంచర్ల.సమ్మయ్య, క్రాంతి ,బీజేపీ మాజీ మండల అధ్యక్షులు ములకలపల్లి. నరసింహారావు, సాయి,రమేష్ పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పి బోనాల కిషన్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (భారత్ రిపోర్టర్):జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఎస్పి కిరణ్ ఖరే ఆదేశాలతో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి, అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏ.ఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పి బోనాల కిషన్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, అంటరానితనం నిర్మూలన కోసం కృషి చేసారనీ, ఎలాంటి అవకాశాలు లేని కాలంలో ఉన్నత చదువులు చదివి, విదేశాల్లో విద్యను అభ్యసించారని అన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన మహనీయుడని కొనియాడారు. మహనీయులను స్మరిస్తూ. మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే వారికి మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి అన్నారు. ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ భావితరాలకు అంబేద్కర్ జీవితం ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా యువత దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసి యావత్ ప్రపంచానికి బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించి భారతదేశానికి ప్రజాస్వామ్యం యొక్క గొప్పతనాన్ని చాటిన మహెూన్నత దేశ నాయకుడన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ద్వారా ఓటు హక్కు గొప్పతనం, ప్రజలే పాలకులను ఎన్నుకునే విధంగా రాజ్యాంగం రూపొందించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వరరావు, నరేష్, కిరణ్, నగేష్, రత్నం జిల్లా పరిధిలోని ఎస్ఐలు, పోలీసు అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శలో అలరించిన వార్షికోత్సవ వేడుకలు...




జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (భారత్ రిపోర్టర్):కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ లో ఆదివారం రాత్రి నిర్వహించిన 36వ వార్షికోత్సవ వేడుకలు అలరించాయి. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను, మెడల్స్ ను తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు. యూకేజీ విద్యార్థులు ప్రీస్కూల్ విద్యను పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అలరించాయి. ఈ సందర్భంగా ఆదర్శ విద్యా సంస్థల అధినేత జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. గత 35 ఏళ్లుగా గ్రామీణ ప్రాంతంలో ఉత్తమ విద్యనందిస్తూ ఎంతో మంది విద్యార్థులను దేశ విదేశాల్లో ఉన్నత స్థాయిలో నిలపడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ హైస్కూల్ కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

## ఆయన ఆశయాల సాధన దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా ప్రతినిది (భారత్ రిపోర్టర్):డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా సోమవారం ఉదయం వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ కూడలిలోని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలో ఆనాటి కాలములో ఉన్న అస్పృశ్యత, అంటరానితనపై అలుపెరుగని పోరాటం చేయడమే కాకుండా భావి భారతదేశం ఏ విధంగా ఉండాలో ఊహించి ప్రపంచం మెచ్చిన భారత రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. కేవలం విద్య ద్వారానే సమాజంలో గౌరవం ఆర్థిక సమానతలు సాధించవచ్చని చాటి చెప్పారని



కొనియాడారు. అంతటి మహనీయుడు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాత అని అన్నారు.ఎస్సీ కార్పొరేషన్ ఏడీ మల్లికార్జున రావు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంధం గట్టయ్య, సంఘ నాయకులు గంధం నాగరాజు, రాజా రామ్ తదితరులు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం... తెలంగాణ ప్రజా ఫ్రంట్ డిమాండ్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (భారత్ రిపోర్టర్):తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో ప్రపంచ జ్ఞాని,భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డా.బాబాసాహెబ్ అంబెద్కర్ 134 వ జయంతి సంధర్బంగా జయశంకర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం బాతాల రాజన్న భవన్ లోని చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించిన అనంతరం ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ అధ్యక్షతన ఈ సందర్భంగా తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య మాట్లాడుతూ రాజ్యాంగం నేడు దేశంలో మతతత్వ పార్టీ అయిన బిజెపి పాలనలో కనుమరుగు అయ్యే ప్రమాదం ఉందని,రాజ్యాంగం ను మార్చే కుట్ర జరుగుతోందని,అలాగే రాజ్యాంగం రాసిన డా.బి.ఆర్ అంబెద్కర్ ని నిండు లోకసభలో దేశ హెూమ్ మంత్రి అమిత్ షా అవమానించారని వారుగుర్తుచేశారు,ఆర్.ఎస్.ఎస్.భజరంగ్ దళ్ తోకలిసి బిజెపి పార్టీలౌకికవాద,ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగాన్ని మార్చి పంచ వర్ణ వ్యవస్థను కలిగిన మనుధర్మ శాస్త్రన్ని భారత దేశానికి రాజ్యాంగంగా తెచ్చే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.భారత దేశంలో ఉన్న మేధావులు,విద్యార్థులు,బుద్ధిజీవులు,ప్రజలారా ఆలోచన చేయండి, అందుకే బిజెపి పార్టీ విషయం లో చాలా జాగ్రతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కార్యదర్శి దుబాసి పార్వతి. తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకుడు నామాల శ్రీనివాస్. యుగేందర్. ఆదివాసి సంఘీభావ వేదిక కో కన్వీనర్ అయి బాపు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు బూడిద లావణ్య. మల్లేష్. రమేష్. మార్క వెంకటేశ్వర్లు. తుడుం దెబ్బ జిల్లా నాయకుడు దయ్యం పోచయ్య. పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో డా "బి ఆర్, అంబేద్కర్ 134వ జయంతి ఘనంగా నిర్వహించిన ఎస్పీ: భావితరాలకు స్ఫూర్తి దాయకం డా"బి ఆర్ అంబేద్కర్ జీవితం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్




వనపర్తి జిల్లా ప్రతినిధి (భారత్ రిపోర్టర్):భావితరాలకు డా" అంబేద్కర్ జీవితం ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా యువత దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసి యావత్ ప్రపంచానికి బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారుసోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ డా, బి ఆర్,అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకున్నారుబడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించి భారతదేశానికి ప్రజాస్వామ్యం యొక్క గొప్పతనాన్ని చాటిన మహోన్నత దేశ నాయకుడన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ద్వారా ఓటు హక్కు గొప్పతనం, ప్రజలే పాలకులను ఎన్నుకునే విధంగా రాజ్యాంగం రూపొందించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. భీంరావ్ రాంజీ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. అంబేద్కర్ అన్నారు అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. ఆయన స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి.దళితుల సామాజిక రాజకీయ హక్కులు,భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారు.అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా నేటి యువత నడుంబిగించి,దేశాభివృద్ధిలో బాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, శిక్షణ ఎస్సైలు, వేణుగోపాల్, నరేష్, హిమబిందు, దివ్య, జిల్లాపోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొని అంబేద్కర్ చిత్రపటాన్ని పూలువేసి నివాళులర్పించారు.

## గుడిలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీ...



(భారత్ రిపోర్టర్), నేరేడుచర్ల: - నేరేడుచర్ల మండలం పరిధిలో కమలానగర్ లో సీతారామచంద్రస్వామి దేవాలయం లో ఆదివారం రాత్రి చోరీ జరిగింది చోరీ వివరాలను ఎస్సై రవీందర్ నాయక్ వెల్లడించారు. గుర్తు తెలియని వ్యక్తులు గుడి దారాలు పగలగొట్టి ఆలయంలో చొరబడి చోరీకి పాల్పడ్డారని, హుండీలో ఉన్న 20వేల నగదుతో పాటు అమ్మవారి మీద 15 గ్రాముల బంగారం 500 గ్రాముల వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లారని తెలిపారు చోరీ సొత్తు విలువ 6 లక్షల పైగా ఉంటుందని, ఆలయ కమిటీ సభ్యులు చైర్మన్ ఎడవల్లి వెంకటరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## భారీ వడగండ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు తక్షణమే ప్రభుత్వం పంట నష్టపరిహారం అందించాలి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



ములుగు ప్రతినిధి (భారత్ రిపోర్టర్)ములుగు జిల్లా ఏటురునాగారం మండల పరిధిలో నిన్న సాయంత్రం కురిసిన భారీ వడగండ్ల వర్షానికి, ఈదురు గాలులకు సుమారు 1000 ఎకరాలు వరి పంట కింద పడిపోయివడ్లు రాలిపోయి నష్టపోయినట్టు రైతులు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పంట పండిస్తే తీర చేతికందే సమయానికి కురిసిన అతి భారీ వర్షానికి వరి పంట నష్టపోయినట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు పంట నష్టపోయిన రైతులకు వెంటనే తక్షణ సహాయం కింద ఎకరానికి 30 వేల రూపాయల పంట నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి పోరిక గోవింద నాయక్, తాడూరి రఘు, తక్కల్ల పెల్లి మోహన్, గోవిందరావుపేట మాజీ జడ్పిటిసి తుమ్మల హరిబాబు, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, కాళ్ల రామకృష్ణ, వావిలాల ముత్తయ్య, రైతులు ఎస్.కె హస్సేన్, బాలయ్య, ఎండి అబ్బార్, కొండగుర్ల ముత్తయ్య, హరిబాబు, ఇస్మాయిల్, అజార్, బండి లక్ష్మి, కొప్పుల వెంకట్రావు, తదితరులు పాల్గొనడం జరిగింది

## మక్తల్ లో ఘనంగా భారత రాజ్యాంగనిర్మాతబాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి (భారత్ రిపోర్టర్): నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా మక్తల్ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే భారత రాజ్యాంగ



నిర్మాత, న్యాయవిధుడు రాజనీతజ్ఞులు సంఘసంస్కర్త సామాజిక అన్నగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ అంబేద్కర్ గారు ఆయన రాసిన రాజ్యాంగము నేటికి కొన్ని అమలు నోచుకోక ఉన్నాయని సందర్భంగా తెలియజేశారు రాజ్యాంగం ద్వారా కల్పించినటువంటి రిజర్వేషన్లు అందరికీ అమలు అయ్యే విధంగా పోరాటం చేసిన మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, కృష్ణా మండల అధ్యక్షుడు రాజప్ప గౌడ,పట్టణ అధ్యక్షులు రవికుమార్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేణు గౌడ్, చంద్రకాంత్ గౌడ్, గాయత్రి అనిల్, శంషుద్దీన్, హనుమంతు, వాకిటి శ్యామ్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు

## పి ఆర్ టి యుఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతొత్సవాలు



మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి (భారత్ రిపోర్టర్):భారతరత్న డా" బి ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా పి ఆర్ టి యు టీ ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు తిరుపతి ,మక్తల్ మండల అధ్యక్షులు ఎల్లప్ప ,మాగనూరు మండల అధ్యక్షులు బలరాం పూలమాల వేసి వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మక్తల్ మండల కార్యవర్గ సభ్యులు, శ్రీనివాసులు, చంద్రశేఖర్, విదూర్, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు



అనకాపల్లి (భారత్ రిపోర్టర్): అనకాపల్లి కొత్తూరు జంక్షన్ వద్దగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ అందరివాడని ప్రపంచ మేధావి అని గొప్ప ఆర్థిక వేత్త అని మహిళల కోసం వారి హక్కుల కోసం పోరాడిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు చేవ్వేటి అప్పారావు డాక్టర్ అశోక్ కుమార్ మాకేవరపాలెం మాజీ ఎంపీపీ కడారి కొండబాబు ఫారం ఫర్ సోషల్ రైట్స్ జిల్లా అధ్యక్షులు కొల్లి చిన్నప్పారావు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కట్టుమూరి మంగరాజు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా నేత కోణతాల హరినాథ్ బాబు డీసీఎంఎస్ మెంబెర్ బొడ్డెడ అప్పారావు ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బొట్టా చిన్ని యాదవ్ డివిఎంసి మెంబర్ గంగాధర్ మరియమ్మ యోగి రాజు, బోను గణేష్, మైలుపల్లి పోతురాజు, దళిత బహుజన ఆదరణ సమితి కార్యదర్శి కొల్లి సత్యారావు బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జ్ సూది కొండ మాణిక్యాలరావు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు.



భారత్ రిపోర్టర్ -(పల్నాడు)- విద్యుత్ శాఖ పల్నాడు జిల్లా కేంద్రం సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం లో సోమవారం కార్యాలయ సిబ్బంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో నివాలర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక గొప్ప మానవతావాది అని మరి ఆ రోజుల్లోనే రాజ్యాంగాన్ని రచించి భారత దేశాన్ని ప్రపంచ దేశాల్లో ఒక మార్గదర్శకంగా నిలిపారని అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ స్ఫూర్తితోనే ఈ రోజున దేశం అభివృద్ధి చెందుతుందని దేశవ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ప్రసాద్, వెంకటేశ్వర రెడ్డి, సుందరం బాబు, ఆనందరావు, నరసరావుపేట అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ హనుక్ రావు సిబ్బంది పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు.

## దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు.



భారత్ రిపోర్టర్ - నరసరావుపేట (పల్నాడు)- జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో సోమవారం దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి, భారతరత్న, నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కుల,మత సమానత్వం కోరుతూ 1కె వాక్ కార్యక్రమం ఎస్ ఎస్ ఎన్ కళాశాల వద్ద నుండి గడియార స్థంభం వద్ద గల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు కనక తప్పేట్లతో భారీ ర్యాలీ కొనసాగింది.అనంతరం దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం రమేష్ కుమార్ మాట్లాడుతూ దేశంలో అంటరానితనాన్ని రూపుమాపేందుకు డాక్టర్ అంబేద్కర్ అహర్నిశలు కృషి చేశారని భారత రాజ్యాంగంలో అందరికీ హక్కులను కల్పించారని కార్మికులకు,మహిళలకు ప్రత్యేక హక్కులను కల్పించారని అన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును కల్పించి నాయకులను ఎన్నుకునే హక్కును రాజ్యాంగంలో కల్పించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెయింట్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వంకాయలపాటి రవి, నవ భారత దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్నాటి కృష్ణమూర్తి,దివ్యాంగ సంఘ నాయకులు వై.కృష్ణారావు, భాషా,బుడే,గుంటి ప్రశాంత్,పలువురు అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

## 14ఏప్రిల్ 134వ డి ర్ అంబేద్కర్ జయంతి రౌడూరు గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు



కౌతాళంమండల (భారత్ రిపోర్టర్):కౌతాళం మండల పరిధిలో రౌడూరు గ్రామంలో మాల సమతా సైనిక్ దళ్ మాల రంగయ్యఆదేశాలు మేరకు రౌడూరు గ్రామంలోమాల సమతా సైనిక్ దళ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలు వేసి నివాళి అరిపించారు అలాగే స్వీటు పంచి సంబరం జరుప్పుకున్నారు ఈ



కార్యక్రమం లో బీజేపీ ఆదేశాలు మేరకు రౌడూరు గ్రామ బీజేపీ నిద్రి ఎల్లయ్య వచ్చి అంబేద్కర్ చిత్ర పటానికి పులారం వేసి నివాళి అర్పించారు అలాగే మాల సమతా సైనిక్ దళ్ కౌతాళం మండల ప్రెసిడెంట్ ఎమ్ జెట్టేప్ప తీమేష్ తలరీ జెట్టేప్ప మౌనప్ప శేఖర్ తిక్కయ్య పెద్ద ముదు కప్ప చిదానందప్పఆటో ఎల్లప్ప కాదర్ నరసిమాగోపాల్ గోపాలప్ప పెద్దలు పిల్లలు పాల్గొన్నారు.తధానంతర కౌతాళం టౌన్ లో డి ర్ అంబేద్కర్ విగ్రహం కి పూలహారం వేసి నివాళి అర్పించిన మాల సమతా సైనిక్ దళ్ మాల జెట్టేప్ప మౌనప్పతీమేష్ శేఖర్ ఆటో ఎల్లప్ప నరసిమా తలారి జెట్టేప్ప అడివప్ప గోపాలప్ప గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## కౌతాళం మండల పరిధిలో వివిధ గ్రామంలో ఏప్రిల్ 14న డాక్టర్ బి ర్ అంబేద్కర్134వజయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడికంబలి ఆనంద్ వల్లూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం కు భూమి పూజ చేశారు



కౌతాళం మండల (భారత్ రిపోర్టర్):కౌతాళం మండల పరిధిలో కామవరం సులేకేరి ఎరిగేరి గుడికంబలి వల్లూరు గ్రామాలలో పర్యటించి డి ర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల ఆరం వేసి నివాళి అరిపించారు అదేవిదంగా కౌతాళం టౌన్ లో అంబేద్కర్ విగ్రహం కీ పూల ఆరం వేసి నివాళి అరిపించారు ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ నాయకులువిజయ్ ఆనంద్ నాగరాజు హనుమేష్ గంగన్న రౌడూరు కిష్టప్ప అంబేద్కర్ జయంతి లో పాల్గొన్నారు

## నాటు సారా గుడుంబా తయారుచేసిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవుజిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి



ములుగు ప్రతినిధి (భారత్ రిపోర్టర్)ప్రజల ప్రాణాలకు హాని కలిగించే నాటు సారా(గుడుంబా)ను తయారుచేసినా, ప్రజలకు విక్రయించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా.శబరీష్.పి ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లాలో 2024 జనవరి నుండి డిసెంబర్ వరకు నాటు సారా(గుడుంబా) తయారుచేసిన, సరఫరా చేసిన విక్రయించే వారి పైన 184 కేసులు నమోదు చేశామని, 3023 లీటర్ల నాటుసారా(గుడుంబా) స్వాధీనం చేసుకున్నామని, కేసులలో 216 మందిని అరెస్టు చేశామని తెలియజేశారు. అలాగే 2025 జనవరి నుండి ఏప్రిల్ 10 వరకు వరకు నాటు సారా(గుడుంబా) తయారుచేసిన, సరఫరా చేసిన, విక్రయించే వారి పైన 62 కేసులు నమోదు చేశామని, 1426 లీటర్ల నాటు సారా(గుడుంబా) ను స్వాధీనం చేసుకున్నామని, అట్టి కేసులలో 62 మందిని అరెస్టు చేశామని తెలియజేశారు. ఎవరైనా అక్రమంగా, నాటు సారా(గుడుంబా)ను తయారుచేసిన, సరఫరా చేసినా, విక్రయించిన వారిపైన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ ప్రజలు నాటు సారా(గుడుంబా) పట్ల అప్రమత్తత కలిగి ఉండాలని, నాటు సారా(గుడుంబా)తాగి ప్రజలు తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని, ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు అని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.శబరీష్.పి తెలియజేస్తూ.ఎవరైనా ఇటువంటి నేరాలకు పాల్పడితే వెంటనే పోలీస్ శాఖకు తెలియజేయాలని తెలిపారు.

## నేతకాని మహార్ కుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో బిఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమం.

ములుగు: ప్రతినిధి (భారత్ రిపోర్టర్)ములుగు జిల్లాకన్నాయిగూడెం మండలం కేంద్రంలోని నేతకాని మహార్ కుల హక్కుల సంరక్షణ కమిటీ సంఘం జిల్లా అధ్యక్షుడు జాడి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నేతకాని మహార్ కుల జిల్లా నాయకులు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఏ ఒక్క జాతికి కులమత,లింగ,వర్గ భేదం లేకుండా ఈ భూమిపైన నివసించేటువంటి ప్రతి సజీవ నిర్జీవ రాశులకు సమాన హక్కులు కల్పించి అన్ని సబండ వర్గాల ప్రజలకు వారి హక్కుల కోసం వివిధ స్థాయిలో వారి హక్కులు పరిరక్షించటం కోసం రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి ముఖ్య నాయకుడు,రాజనీతి అజ్ఞుడు,విశ్వ మేధావి,ప్రపంచ జ్ఞాని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఏ ఒక్కరి సొత్తు కాదు అందరివాడు అని వారు రాసిన రాజ్యాంగం ద్వారా నేడు వివిధ రకాల కులాల వారు ప్రతిఫలం రక్షణ పొందుతున్నారంటే ఆనాడు బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన బిక్ష అని ఈ సందర్భంగా అన్నారు.ఈకార్యక్రమంలో నేతకాని మహర్ కుల హక్కుల పోరాట ఎరిరక్షణ సంఘం మండల అధ్యక్షులు సునారికారి రాంబాబు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగడపల్లిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించిన... అంబేద్కర్ యూత్



పోలవరం (భారత్ రిపోర్టర్):పోలవరం మండలం ప్రగడపల్లి పంచాయతీ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ప్రగడపల్లి పంచాయతీ అంబేద్కర్ యూత్ మరియు హనుమంతరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, ప్ర గడపల్లి పంచాయతీ సర్పంచ్ కలుం బాపిరాజు, నియోజకవర్గ అబ్జర్వర్ నారాయణలు పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ కుల, జాతి, వివక్షత తీవ్ర స్థాయిలో ఉన్న ఆ కాలంలో కూడా అంబేదర్కర్ అనేక కష్టాలను సహించి ఉన్నత స్థాయికి ఎదిగారని ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం అని అన్నారు. అనంతరం ఏపీ ట్రైకర్ చైర్మన్ కు అలాగే సర్పంచ్ బాపిరాజుకు కూటమి నాయకులకు సాలువలు కప్పి సన్మానించారు .ఈ కార్యక్రమంలో ప్రగడపల్లి అంబేద్కర్ యూత్ మరియు గ్రామ ప్రజలు, బొడ్డు కృష్ణ,ఉప సర్పంచ్ కరుణ,మాజీ మండల ఉపాధ్యక్షులు చాపర్ల వెంకటాచలం, సింగినేని నరసింహం, మామిడిపల్లి ప్రసాద్, జానపాముల సుబ్రమణ్యం,నరసాపు నాగేంద్ర, గ్రామ ప్రజలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ సభ్యత్వం కార్డులో పంపిణీ...



పోలవరం (భారత్ రిపోర్టర్): పోలవరం మండలం ప్రగడపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామ పంచాయతీ సర్పంచ్ కలుం బాపిరాజు ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డును తీసుకున్నారు. సర్పంచ్ బాపిరాజు సుమారు 800 మంది తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేసుకున్న పార్టీ కార్యకర్తలకు వారి కుటుంబ సభ్యులకు తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కలుం బాపిరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు యువతి యువకులు ఎవ్వరూ కూడా నష్టపోకూడదని పార్టీ కోసం పని చేసిన టీడీపీ కుటుంబ సభ్యులు బాగుకోసం పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేశారు.పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తలు అభిమానులు మహిళలు యువతి యువకులు ఎవ్వరి కుటుంబాలలో అయినా ప్రమాదవశాత్తు మరణించిన,సాదారణ మరణాలు సంభవించినా పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి మృతి చెందిన కుటుంబాలకు ప్రమాదంలో మరణిస్తే 5లక్షల రూపాయలను,సాదారణ మరణాలు సంభవించినా వారికి 2లక్షల రూపాయల నగదును ఆర్థిక సాయంగా అందించేందుకు పార్టీ కట్టుబడి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సభ్యత్వ సభ్యులు పాల్గొన్నారు.

# దేశానికి దేవుడిచ్చిన వరం అంబేద్కర్...మాజీమంత్రి ప్రత్తిపాటి





-ప్రపంచంలో మరే దేశానికి లేని గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మేధావి...ప్రత్తిపాటి.

-గత పాలకులు అరాచకాలతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని అవమానించారు....ప్రత్తిపాటి.

చిలకలూరిపేట ఏప్రిల్ 14 (భారత్ రిపోర్టర్)ః- బాబాసాహెబ్ అంబేద్కర్ వ్యక్తికాదని, మన దేశ ఖ్యాతిని ఖండాంతరాల్లో ఇనుమడింపచేయడానికి స్వయంగా ఆ దేవుడు మనకు ఇచ్చిన వరమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చిలకలూరిపేటలోని పలువార్డులు, పార్టీ కార్యాలయంలో జరిగిన భారతరత్న అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని, ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగ రచన ద్వారా దేశానికి, ప్రజలకు అందించిన స్వేచ్ఛా, సమానత్వాల వల్లే భారతావని ఖ్యాతి ఖండాంతరాల్లో విలసిల్లుతోందన్నారు. ప్రపంచంలో మరే దేశానికి లేని అత్యున్నత రాజ్యాంగాన్ని అంబేద్కర్ భారతీయులకు అందించారని ప్రత్తిపాటి కొనియాడారు. భిన్నత్వంలో ఏకత్వం అనే విశిష్ట లక్షణం భారత పౌరులుగా మనం అలవరుచుకున్నామంటే దానికి కారణం అంబేద్కర్ మహనీయుడేనని ప్రత్తిపాటి చెప్పారు. దళిత, అణగారిన వర్గాల అభ్యున్నతి, సమానత్వాన్ని, సంతోషాన్ని కాంక్షించి, వారి భవిష్యత్ ఎదుగుదలను దృష్టిలో ఉంచుకొని అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించాడన్నారు. పాలకులు, ప్రజలు రాజ్యాంగాన్ని గౌరవించి, నడుచుకోవడం వల్లే దేశమంతా ఒకేతాటిపై ఐకమత్యంగా ముందుకు సాగుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, ఆ మహానుభావుని ఆలోచనలు, ఆశయసాధనకు అనుగుణంగా బడుగు, బలహీనవర్గాల సంక్షేమం, సంతోషం కోసం పాటుపడుతోందన్నారు. గత ప్రభుత్వం బాబాసాహెబ్ రాజ్యాంగాన్ని పూర్తిగా విస్మరించి, అరాచకాలు, దౌర్జన్యాలు, అక్రమాలే ప్రధానంగా పాలన సాగించిందని ప్రత్తిపాటి తెలిపారు. గత పాలకుల ప్రజాకంటక విధానాలతో విసిగి వేసారిపోయిన రాష్ట్రప్రజలు, తమకు అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించే పాలకులే కావాలని భావించి కూటమిప్రభుత్వానికి కనీవినీ ఎరుగని విజయం కట్టబెట్టారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకం, విశ్వాసాలకు అనుగుణంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రగతి, ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని పుల్లారావు స్పష్టంచేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, ఇనగంటి జగదీష్, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్ మోహన్, మద్దుమల రవి, కొండా వీరయ్య, పొంగులూరి వెంగళరాయుడు, గంగా శ్రీనివాసరావు, కొల్లిశెట్టి శ్రీను, బడుగు జాకోబురాజు, పిల్లి కోటేశ్వరరావు, కాన్సిలర్ లు, పార్టీ నాయకులు, పలువురు య.సి నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య,గణతంత్ర, లౌకిక రాజ్యానికి అంబేద్కర్ కృషి అజరామరం

అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు హన్మేష్.



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి (భారత్ రిపోర్టర్):సామాజిక న్యాయం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితమంతా పోరాడారాని ఆయనపోరాటంఅజరామరమని అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు హన్మేష్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా నీలి జెండాలతో గ్రామ పురవీధుల గుండా జై భీమ్ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.అనంతరం స్థానిక వివేకానంద చౌరస్తాలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చెప్పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ సంఘం నాయకులుహన్మేష్,నాగేష్ లు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్య,గణతంత్ర,లౌకిక రాజ్యాంగంగా తయారు చేయడానికి అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు.బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేశారన్నారు.నేటి యువత ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మహేష్ గౌడ్,అశోక్ తో పాటు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగి ద్దాం. -నారాయణపేటఎమ్మెల్యేచిట్టెంపర్ని కారెడ్డి.

-"డా" బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన కలెక్టర్, అదనపు కలెక్టర్లు,ఎస్పీ.



నారాయణపేట జిల్లా ప్రతినిధి,భార త్ రిపోర్టర్:- భారత రత్న బాబా సా హెబ్ "డా" బి. ఆర్.అంబేద్కర్ ఆశ య సాధనకోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ని ప్రజా ప్రభుత్వం అ డుగులువేస్తుందని, ఎస్సీ వర్గీకరణ తో మూడుదశాబ్దాల పోరాటఆకాం క్షలు నెరవేర్చడ మేనని నారాయణ పేట ఎమ్మెల్యే డా క్టర్ చిట్టెం పర్నికా రెడ్డి అన్నారు.సోమవారం డా. బి ఆ ర్ అంబేద్కర్ 134 వ జయంతి సం దర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో ని అంబేద్కర్ చౌరస్తాలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ ప ర్సన్ సీతాదయాకర్ తో కలిసి అం బేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘననివాళిఅర్పించారు.



అనంతరం షెడ్యూలు కులాల అభి వృద్ధి శాఖ ఆధ్వర్యంలో అక్కడ ఏ ర్పాటు చేసిన కార్యక్రమంలో అంబే ద్కర్ చిత్ర పటాని కి పూజలు చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్య క్రమం లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చి ట్టెం పర్నికా రెడ్డి మాట్లాడుతూ... ప్ర తి ఒక్కరు అంబేద్కర్ ఆశయ సాధ నకు కృషి చేసి ఆయన చూపిన మా ర్గంలో ముందుకు సాగాలన్నారు. సీ ఎం రేవంత్ రెడ్డి అందరికీ న్యాయం చేయాలని అంబేద్కర్ స్ఫూర్తి తో ముందుకు సాగు తున్నారని,ఇటీవ లే నిర్వహించిన కుల గణన నిర్వ హించారని,అలాగేఅంబేద్కర్ నాలె డ్జి సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామ న్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాం గం ద్వారానేనేడు తాము రాజకీయ పదవులను అను భవిస్తున్నామని ఆమె చెప్పారు.నియోజక వర్గంలో ఎవరికీ, ఏ కష్టం వచ్చిన తన దృష్టి కి తీసుకువస్తే సాధ్యమైనంత వరకు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే భరోసా ఇ చ్చారు. కార్యక్రమం లో బాలల హ క్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్స న్ సీతా దయాకర్ రెడ్డి మాట్లాడు తూ..మహిళల అభివృద్ధి, సమాన త్వం కోసం అంబేద్కర్ రాజ్యాంగం రచించారని ఆయన చూపిన మా ర్గంలో మనమంతా ముందుకు సా గాలని ఆమె తెలిపారు.కార్యక్రమం లో భాగంగా కులాంతర వివాహం చేసు కున్న ఇద్దరు దంపతులకు ఆ ర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అంతకు ముందు జి ల్లా అదనపు కలెక్టర్లు బెన్ షాలోమ్, సంచిత్ గ్యాంగ్వర్, జిల్లా ఎస్పీ.యో గేష్ గౌతమ్ అంబేద్కర్ విగ్రహాని కి పూల మాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రం థాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ కుమార్, ఆర్టీవో మెంబర్ పోషల్ రా జేష్, మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి, వైస్ చైర్మన్ కొన%శీ%గేరి హనుమంతు, డీఎస్పీ నల్లపు లింగయ్య, సీ ఐ శివ శంకర్, దామరగిద్ద విండో చైర్మన్ ఈ దప్ప,షెడ్యూల్ కులాల అభివృద్ధిశా ఖ అధికారి ఉమాపతి, బీసీసంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డీ పీ ఆర్ ఓ ఎం. ఏ. రషీద్,జాన్ సుధాక ర్, మాజీ మార్కెట్ చైర్మన్లు బండివే ణు గోపాల్, సరాఫ్ నాగరాజు, ము న్సిపల్ మాజీ కౌన్సిలర్లు సలీం, మ హేష్, అంబేద్కర్ సంఘ నాయకు లు శరణప్ప, సూర్యకాంత్ తదిత రులు పాల్గొన్నారు.

## మద్దిబోయిన వెంకటేష్, జయంతి వేడుకల్లో పాల్గొన్న...మాజీమంత్రి ప్రత్తిపాటి.





చిలకలూరిపేట ఏప్రిల్ 14 (భారత్ రిపోర్టర్)ః-తెలుగుదేశం పార్టీ కోసం మనం ఏమి చేశాం అనే మాటకు నిలువెత్తు రూపం, మద్దిబోయిన కుటుంబం పార్టీ కార్యక్రమంలో పాల్గొని తిరిగి వస్తుండగా ప్రమాదం జరగటం మరణించటం జరిగింది. మద్దిబోయిన వెంకటేష్ మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు ఆ కుటుంబానికి మనం ఏమి చేసినా ఎన్నిచ్చినా ఏమి చేయాలన్నా ఆ కుటుంబం రుణం తీర్చుకోలేము. ఎదిగొచ్చిన బిడ్డ మరణించటం ఆ తల్లిదండ్రులు పడే వేదన ఆ కుటుంబ సభ్యులు పడే ఆవేదన మాటల్లో ఎలా చెప్పాలి ఆ కుటుంబ సభ్యులు మా మనసులో ఎల్లప్పుడూ ఉంటారు మా సొంత కుటుంబం మా కళ్ళముందే వెంకటేష్ ఉన్నాడు అనడానికి నిదర్శనం ఈ కార్యక్రమం ఈ మదర్ థెరిసా విగ్రహం అంటూ.. మద్దిబోయిన వెంకటేష్ జన్మదిన పురస్కరించుకొని ముందుగా మద్దిబోయిన వెంకటేష్ జ్ఞాపకార్థంగా నిర్మించిన మదర్ థెరిస్సా విగ్రహానికి ప్రత్తిపాటి పుల్లారావు పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు.అనంతరం భారీ కే కట్ చేసి, ఎండల కాలం పేదలకు ఇబ్బంది లేకుండా మంచినీరు చలివేంద్రం ప్రారంభించి వెయ్యి మంది పైచిలుకు నిరుపేదలకు మహా అన్నదాన కార్యక్రమాని ప్రత్తిపాటి ప్రారంభించారు. వేల మందికి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మద్దిబోయిన వెంకటేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియపరుస్తూ. నీ ఆత్మకు శాంతి కలగాలనీ కోరుకున్నారు.మద్దిబోయిన కుటుంబ సభ్యులకు పార్టీ నాయకులకు అందరికీ నా ధన్యవాదాలు తెలుపుతున్నాను అని ప్రత్తిపాటి తెలిపారు.మద్దిబోయిన శివ మాట్లాడుతూ...నా కొడుకు మద్దిబోయిన వెంకటేష్ మరణం మేము జీర్ణించుకోలేనిదే కానీ మా మధ్య మా తోటి మా మనసులో ఎల్లప్పుడూ ఉన్నాడు మా మద్దిబోయిన కుటుంబ సభ్యులు మనసులో ఎప్పుడూ ఉంటాడు.ఈరోజు మా నాయకుడు చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు విచ్చేసి మా బిడ్డ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం మాకెంతో సంతోషంగా ఉంది ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిరథ మహారథులు టిడిపి జనసేన బిజెపి వివిధ హోదాల్లో పాల్గొన్న నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అంటూ రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి మద్దిబోయిన శివ తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి వివిధ హోదాల్లో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాజేడు మండల కేంద్రంలో రెవెన్యూ, విద్యా , ఆరోగ్య శాఖ లో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు.....




వాజేడు ప్రతినిధి (భారత్ రిపోర్టర్): వాజేడు మండలకేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయలలోభారత రాజ్యాంగ నిర్మాత, దార్శనికుడు, అణగారిన వర్గాల హక్కులకు మార్గదర్శకుడు, డా . బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానలకు పలు శాఖల అధికారులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు,ఈ సందర్భంగా శాఖ అధికారుల మాట్లాడుతూ చిన్న తనం నుండే కుల వ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి ఒక ప్రముఖ భారతీయ న్యాయవాదిగా ఆర్థిక శాస్త్రవేత్తగా రాజకీయ నేతగా సంఘ సంస్కర్తగా ఎదిగారని, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని, విదేశాలలో విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అతి పెద్ద ప్రజస్వామ్య భారత రాజ్యాంగంను తన ఆద్వర్యంలో రచించి దిశ నిర్దేశం చేశారని, స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి నేటి యువతకు అదర్శంగా నిలిచిన మహానీయుడని కొనియాడారు, ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయంల అధికారులు పాల్గొని డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు జరిపారు

## అంబేద్కర్ కలలు కన్న సామ్రాజ్యా న్ని నిర్మిద్దాం.



నారాయణపేట జిల్లా ప్రతినిధి,భార త్ రిపోర్టర్:- భారత రాజ్యాంగం లో ప్రతి ఒక్కరిని సమాన దృష్టి తో చూ డాలని, నవ సమాజ నిర్మాణం లో పేద,బడుగు బలహీన వర్గాలఅభ్యు న్నతి కోసం ప్రతి వ్యక్తి పాటుపడాల ని విద్యుత్ శాఖ ఏ ఈ మహేష్ గౌడ్ అన్నారు. సోమవారం నారాయణపేట విద్యుత్ శాఖ సర్కిల్ కార్యాల యం లో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసిఘనం గా నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో సర్కిల్, డివిజన్ పరిధిలోని విద్యుత్ శాఖ ఏ ఈ, ఎల్.ఐ. ఎల్. ఎమ్, వివిధ హోదాల్లో ఉన్న అంద రూ ఉద్యోగులు పాల్గొని నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఈ అనీల్,టేక్నికల్ ఏఈ వెంకట్ రెడ్డి,ఎ ల్. ఐ. రవీంద్ర చారి, నజీర్ అహ్మద్, వెంకటన్న, దేవణ్ణ,ఎల్.ఎం. జంగిటి నారాయణ,నరహరి గౌడ్,భీమ్ రెడ్డి శ్రీకాంత్, మురళీ, ప్రవీణ్,ఆర్టిజన్ ల క్ష్మీ కాంత్, పాషా,మైనోద్దిన్ లుపాల్గొ న్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి... గొండ్వానా సంక్షేమ పరిషత్: పూనెం సాయి



వాజేడు ప్రతినిధి (భారత రిపోర్టర్ ) వెంకటాపురం మండల కేంద్రంలోని కొమరం భీమ్ కాలనీ లో రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా.గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కొమరం భీం కాలని గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ. అంటరానితనాన్ని, సామాజిక వివక్షకు గురవుతున్న వర్గానికి సమాన వాటా కోసం,సామాజిక న్యాయం కోసం తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు అని కొనియాడారు.భారతదేశ స్వపరిపాలన అందించాలనే ఉద్దేశంతో నిరంతరం శ్రమించి యోధుడని, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు.ఆయన రాజ్యాంగ రూపకల్పన చేసినందుకే ఈనాడు ప్రతి యెక్క ఆదివాసీ ఏజెన్సీ ప్రాంతంలో తన హక్కు కోసం ప్రశ్నించే ధైర్యం వస్తుందని గుర్తుచేశారు.యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగ పడే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జి.ఎస్.పి ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్,కొమరం భీం కాలని ఆదివాసులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చడ మే అంబేద్కర్ నిజమైనవారసులు



నారాయణపేట జిల్లా ప్రతినిధి,భార త్ రిపోర్టర్:-అనేక కులాలతో, వివక్ష తలతో అంటరానితనంతో నిండి ఉ న్న భారత దేశం సమగ్రంగా అభివృ ద్ధి చెందాలంటే కుల వ్యవస్థ పోవాల ని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జీవి తాంతం పోరాడారని సామాజిక రు గ్మతలపై తిరుగుబాటు చేశారని సి ఐ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శు లు వెంకట్రామిరెడ్డి తెలిపారు.అంబే ద్కర్ ఆశయాలు కొన సాగించడమే అంబేద్కర్ కు నిజమైన వారసులని అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి ఉత్సవాల సం దర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహాని కి సోమవారం పూలమాల వేసి నివాళు లర్పించారు.భారతదేశ అభివృద్ధికి నోచుకోక పోవడం కుల వ్యవస్థ నే కారణమని, కుల వ్యవస్థను నిర్మూ లించేందుకు నడుం బిగించిన అం బేద్కర్ కు అనేక అవమానాలకు ఛీ దరింపులకు గురయ్యారనిఅన్నారుకార్మిక వర్గం ఐక్యతకు కులం ఆటం కంగా ఉన్నదని కులాని నిర్మూలించి న నాడే కార్మిక వర్గానికి ఐక్యత కలు గుతుందని తెలిపిన సామాజికవైతా ళికుడని కొనియాడారు.కార్యక్రమం లో మున్సిపల్ యూనియన్ నాయ కులు సాయిలు, అశోక్, అనిత విక లాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి కాశప్ప, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్, ఎస్ ఎఫ్ ఐ నాయకులు అంజి,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు...ఘన నివాళులు



(భారత్ రిపోర్టర్) నేరేడుచర్ల: - మండల పరిధిలోని మున్సిపాలిటీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. సోమవారం నాడు మున్సిపల్ కమిషనర్ ఎడవల్లి అశోక్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మన దేశంలో పుట్టడం మన అందరి అదృష్టమన్నారు. ప్రపంచంలోని మహనీయుల జాబితాలో అగ్రగణ్యుడుగా అంబేద్కర్ ఉన్నారన్నారు. అంబేద్కర్ ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా సమసమాజ స్థాపనకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మరియు ఆర్టీలు పాల్గొన్నారు

## గుండాల నగేష్ మాదిగ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుక



భారత్ రిపోర్టర్ -నరసరావుపేట( పల్నాడు)ః ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు ఎ మ్మార్పియస్ పల్నాడు జిల్లా కో- కన్వీనర్ గుండాల నగేష్ మాదిగ ఆధ్వర్యంలోబాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర అధికార ప్రతినిది కోట సుబ్బు మాదిగ మాట్లాడుతూ ఈ దేశ పాలకులకు హెచ్చరికలు జారీ చేస్తూ కనీసం 150 సార్లు రాజ్యాంగాన్ని అమెండ్మెంట్ ఎవరికోసం చేశారరో సమాధానం చెప్పాలని ఈ దేశంలో ఉన్నటువంటి పేద ప్రజల కోసమా,ఉన్నత వర్గాల కోసమా చెప్పాలని ఒకవేళ పేద ప్రజల కోసం చేస్తే ఇంకా ఈ దేశంలో ఆకలి చావులు ఎందుకు ఉంటున్నాయి అని సుబ్బు మాదిగ మండిపడ్డారు. కార్యక్రమం లో ఎమ్మార్పియస్ అభిమానులు పాల్గొన్నారు.

## ఇరవైఐదు వసంతాల తర్వాత ఒకే వేదికపై విద్యార్థుల 'అపూర్వ' సమ్మేళనం..




(భారత్ రిపోర్టర్),నేరేడుచర్ల:- మండల పరిధిలోని సోమారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) పూర్వ విద్యార్థులు అపూర్వ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. జెడ్పీహెచ్ఎస్' సోమారంలో 1999-2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణులైన పూర్వ విద్యార్థులంతా 25వసంతాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని గత మధుర స్మృతులను గుర్తుకు తెచ్చుకున్నారు. ఉన్నత విద్యా ప్రమాణాలు, అర్హత, అంకితభావం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులంతా తాము చదువుకున్న పాఠశాలలో పనిచేస్తున్నారని అన్నారు. ఉత్తమ విద్యను అందించి తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలువేసిన పూర్వ ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులందరూ గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన పూర్వ ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు జ్ఞాపికలు, పుష్ప గుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, పెరమయ్య, ఎలీషా, పూర్వ విద్యార్థులు వల్లభ దాస్ వెంకటేశ్వర్లు,మతీన్, ఉపేందర్, ఖాజామైనోద్దీన్, రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ : తాటికొండ నాగరాజు ఘనంగా 134 వ జయంతి.. బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి



అనంతపురం పట్టణ రిపోర్టర్ రాజేంద్ర / ఏప్రిల్ 14 ( భారత్ న్యూస్ )మానవాళికి స్వేచ్ఛ హక్కులను కల్పించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను ఎప్పటికీ మర్చిపోలేమని బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు తాటికొండ నాగరాజు అన్నారు. సోమవారం



సోమలదొడ్డి నారాయణ జూనియర్ కళాశాల ఎదుట సోముల దొడ్డి బేడ బుడగ జంగం కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు కాలనీవాసులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాటికొండ నాగరాజు మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలను ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. చిన్నతనంలోనే పేదరికం, అంటరానితనం పట్టిపీడిస్తున్న కలత చెందకుండా పట్టుదలతో ఉన్నత చదువులు చదివి భారత రాజ్యాంగాన్ని రచించారన్నారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు ఒకే న్యాయం ఒకే చట్టం అందాలని అంబేద్కర్ కోరుకున్నారన్నారు. అలాగే నూతనంగా వెలిసిన మా సోముల దొడ్డి బేడ బుడగ జంగం కాలనీలో రెవెన్యూ శాఖ కల్పించుకొని మా ప్రజలకు నివేశ స్థలాలకు హక్కు కల్పించాలని, విద్యుత్ శాఖ వారు విద్యుత్ సదుపాయం కల్పించాలని, తాగునీరు తదితర వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్, నాయకులను వారు కోరారు. ఈ కార్యక్రమం సందర్భంగా సోమదొడ్డిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు విచ్చేసిన రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతకు ధన్యవాదాలు తెలుపుతూ మా సోములదొడ్డి బేడ బుడగ జంగం కాలనీ బాగోగుల పై చొరవ చూపాలని అర్జీ రూపంలో పరిటాల సునీతకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొడవండ్ల నరేష్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు, రాజ్ కుమార్ నాయక్ జీవీఎస్ నేషనల్ ప్రెసిడెంట్, కుళ్లాయమ్మ సిరివాటి వన్నూరు, నాగరాజు, గోపాల్, రాజు, మల్లేష్, కుళ్లాయప్ప, నాగభూషణ్, శంకరయ్య, వీరాంజనేయులు, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకల్లో యువ జర్నలిస్టులు



జహీరాబాద్ డివిజన్ ఏప్రిల్ 14 (భారత్ రిపోర్టర్)భారత రాజ్యాంగ పితామహుడు డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా యువ జర్నలిస్ట్ ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్ లు జహీరాబాద్ పట్టణం లోని మున్సిపల్ కార్యాలయంలో గల డాక్టర్ అంబేద్కర్ విగ్రహాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు.భారతదేశ ప్రథమ న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ రచన సంఘ అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు లభించడానికి, చట్టం ముందు అందరూ సమానులేనని చాటడానికి, అస్పృశ్యత నేరం అన్న అంశాన్ని చట్టబద్ధం చేయడానికి ఆయన చేసిన కృషి మూల కారణమని పేర్కొన్నారు. తరతరాలుగా మతం పేరుతో బూజు పట్టిన భావాలతో తోటి వారిని ముఖ్యంగా మహిళలను విచక్షణకు, అవమానాలకు, అన్యాయానికి, అత్యాచారాలకు గురి చేస్తున్న వ్యవస్థపై పోరాటంలో భాగంగా ఆయన హిందూ కోడ్ బిల్లును రూపొందించారన్నారు.సామాజిక రుగ్మతలకు, మూఢ విశ్వాసాలకు కట్టుబడిన జాతిని విముక్తం చేసి ఆధునికత దిశగా సంస్కరణలు, శాసన బద్ధం చేయనీయకుండా ఎదురైన వ్యతిరేకతకు ఆయన కేంద్ర మంత్రివర్గం నుంచి వైదొలిగారని చెప్పారు. అంబేద్కర్ కోరింది ప్రజాస్వామిక పంథా, ఆశించింది ఆర్థిక సామాజిక రాజకీయ సమానత్వం అన్నారు. నైతిక విలువలతో కూడిన శాంతియుత ప్రజాజీవనం స్వతంత్ర సమానత్వం ప్రాతిపాదికలుగా భారతీయ సమాజాన్ని పునర్ నిర్మించాలన్నదే ఆశయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్, తీన్మార్ మల్లన్న నియోజకవర్గం ఇంచార్జ్ హనుమంతు, రాకేష్ ముదిరాజ్ ,ఆకాష్ , మహేష్, అనీల్, నాగేష్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉచిత ఆరోగ్య శిబిరం




(భారత్ రిపోర్టర్) నేరేడుచర్ల:- భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ జ్ఞాన దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటుచేసి బీపీ షుగర్, అధిక బరువు వంటి పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య శిబిరంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జీలకర్ర రామస్వామి,డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు మాట్లాడుతూఅంబేద్కర్ చూపిన సమానత్వ మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని, ఆయన ఆశించిన సమాజ నిర్మాణం దిశగా మనమంతా కృషి చేయాలన్నారు. అంబేద్కర్ జ్ఞానదీప్తి ప్రదాతగా నిలిచారని, అందుకే ఆయన జయంతిని ప్రపంచ జ్ఞాన దినోత్సవంగా జరుపుతూ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించినట్టు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, పూర్వ అధ్యక్షుడు సుంకరి క్రాంతి కుమార్, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, చిలక రాజు శ్రీను,చిత్రం విశ్వనాథ్, మూలగుండ్ల వెంకట్ రెడ్డి,బసవ కోటేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి ఘనంగా నిర్వహించారు



జహీరాబాద్/ఝరాసంగం మండల ఏప్రిల్ 14 ( భారత రిపోర్టర్)రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఝరాసంగం ఎంఐఎం మండల అధ్యక్షులు షేక్ రబ్బాని జమియత్ ఉలమా-ఇ-హింద్ మండల అధ్యక్షులు సయ్యద్ మజీద్ఘన నివాళులు అర్పించారు.అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాధ్యం చేసిన అంబేద్కర్ రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి అని గుర్తుచేశారు. మహాశయుని ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం అవిరాళ కృషి చేస్తోందని చెప్పారు.

## ఘనంగా నిర్వహించిన డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ 134 వ జయంతి





వెలేరుపాడు : ( భారత్ రిపోర్టర్ ):డాక్టర్ బి ఆర్, అంబేత్కర్ 134, వ జయంతి సందర్భంగా వెలేరుపాడు ప్రధాన కూడలి లోని ఆటో స్టాండ్ సెంటర్ లో గల అంబేత్కర్ విగ్రహానికి జనసేన ప్రధాన కార్యదర్శి మేచినేని. సంజయ్, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఓలేటి, నాగదుర్గ అనిల్ (బాలకృష్ణ )ఇరువురు కలిసి పూల మాల వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ అంబేత్కర్ రాజ్యాంగ ము వలన దేశంలోని బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా మారారని, ముఖ్యంగా అణగారిన వర్గాలకు ఉన్నత స్థాయి రాజ్యాంగా ద్వారా కల్పించారని కొనియాడారు, అన్నీ వర్గాలకు సమానంగా చట్టాన్ని మలిచారని గుర్తు చేశారు, బీజేపీ మండల అధ్యక్షులు ఓలేటి నాగదుర్గ అనిల్ (బాలకృష్ణ), మాట్లాడుతూ అంబేత్కర్ వ్యక్తి కాదు ఒక శక్తి అని, ఈరోజు స్వేచ్చా వాయువులు పీల్చుకుంటున్నాం అంటే ఆ ఘనత అంబేత్కర్ దే అని అన్నారు, రాజ్యాంగంలో పొందు పరచిన హక్కులు సామాన్య జనాలకు ఒక ఆయుధం లాంటివని, రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరు తెలుసు కోవాలని ఆ మహనీయుడు కోరిక అని,అణగారిన బ్రతుకుల్లో వెలుగులు నింపిన మహానుభావుడు డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ అని కొనియాడారు, అంబేద్కర్ కి బీజేపీ ప్రభుత్వం భారత రత్న ఇచ్చి అత్యంత గౌరవంఇచ్చిందన్నారు, ఈ కార్యక్రమం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సారె, బాబ్జి, ఆటో యూనియన్ అధ్యక్షులు కురిమెళ్ల, శ్రీను, అంజి బాబు, ప్రసాద్ నాయుడు, రమేష్, ముత్తు, జనసేన ప్రధాన కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు భాను ప్రకాష్, శివరామ్ ప్రసాద్, చంటి, సాయి, వెంకట్, వంశీ, వీరాస్వామి,శ్రీని వాస్, వెంకీ, రవీంద్ర రెడ్డి, ప్రవీణ్, పండు,తదితరులు పాల్గొన్నారు.

## విధులల్లో ఉన్న వెలుగు యానిమేటర్ దారుణహత్య

### -దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి.పల్నాడు జిల్లా యానిమేటర్ల సంఘం అధ్యక్షురాలు....ఎన్.ఏసుమ్మ



చిలకలూరిపేట: ఏప్రిల్ 14 ( భారత్ రిపోర్టర్)- అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువేలి మండలం గన్నెల పంచాయతీ లో గల దప్పుగూడ, గ్రామఖ్య సంఘం లో యానిమేటర్ గా(వి.ఓ.ఏ )గా విధులు నిర్వహిస్తున్న గడబంటు భీమన్నా (40) దారుణంగా హత్య కి గురి అయ్యారు.ప్రస్తుతం స్వయం సహాయక సంఘాలకు 2025-26సం:లో సంఘ సభ్యులకు వార్షిక జీవన ఉపాధి ప్రణాళిక సర్వే మరియు వెలుగు నుండి తీసుకున్న ఋణం వసూలు పై అదే గ్రామానికి వీధులలో ఉదయం 7:30 గంటలకు ఆయా సంఘాలకు వెళ్లడం జరిగింది ఆ క్రమంలో అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు యానిమేటర్ ని దారుణంగా హత్య చేసారని ఈ తెలుసుకున్న రాష్ట్రం లో ఉన్న యానిమేటర్లు అందరు ఒక్కసారిగా తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. యానిమేటర్ల పల్నాడు జిల్లా అధ్యక్షురాలు ఏసుమ్మ వార్త విన్న వెంటనే ఆవేదన చెందారు విధులు నిర్వహించే యానిమేటర్ల పట్ల ఎవరైనా ఇలా దౌర్జన్యంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టం పనిచేయాలని తెలియజేశారు.కేవలం కావాలని ఉద్దేశపూర్వకంగా విధులు నిర్వహించే యానిమేటర్ ని అత్యంత దారుణ హత్య చేయటం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వం మాకు రక్షణ కల్పించాలని ప్రభుత్వం మాపై దృష్టి సారించి ఇకనైనా మాకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు ,నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న మేము ఇలాంటి దాడులకు గురి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దోషులను వెంటనే పట్టుకొని వెంటనే చర్యలు తీసుకోని వారిని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. హత్యకు గురైన వారి కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, లేనియెడల రాష్ట్రమంతా ఆందోళనకు దిగుతామని డిమాండ్ చేశారు.

## కమ్మరగూడెం పేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు...



పోలవరం (భారత్ రిపోర్టర్): పోలవరం మండలం కమ్మరగూడెం పేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సో బ్బన మోహన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు ,ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, బుగ్గ మురళీకృష్ణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సోబ్బన ఆనంద్, పొడుం శ్యాం కుమార్, అక్క బత్తుల రాజు, మరియు కమ్మరగూడెం అంబేద్కర్ యూత్, సిద్దే మోహన్ వెంకట్ సిద్దే చందు, కొయ్య ప్రశాంత్, తాడేపల్లి పాల్సన్, వల్లూరి బుల్లి రాజు, టేకుమూడి సన్నీ, ఆదాసి మనోజ్, దేశా బత్తుల కార్తీక్, దేశాబత్తుల క్రాంతి, భట్టు వీరబాబు, సాలి ప్రభాకర్, బట్టు అజయ్, బట్టు పృథ్వి ప్రణీత్, కొయ్య అఖిల్, పాలు, కాకర్ల యశ్వంత్ , కాకర్ల మున్న సిద్దే చారి,గ్రామ ప్రజలు

## అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు



నార్పల (భారత్ రిపోర్టర్) అంబేద్కర్ జయంతి సందర్భంగా నార్పల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి జిల్లా టిడిపి నాయకులు ఆలం వెంకట నరసానాయుడు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా జిల్లా టిడిపి నాయకులు ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన దేశానికి అందించిన రాజ్యాంగం ఒక గొప్ప వరం మహిళలకు, బడుగు బలహీన, మైనార్టీ వర్గాలకు సామాజికంగా రాజకీయంగా అండగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ ఎన్నో రోజులు అహర్నిశలు కష్టపడి మన దేశానికి మంచి భవిష్యత్తు ఉండాలని భారత రాజ్యాంగాన్ని లెక్కించారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని దేశానికి అందించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కె దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎర్రినాగప్ప,పిట్టు రంగారెడ్డి, బండ్లపల్లి కుళ్ళాయప్ప, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు చంద్రబాబు,క్లస్టర్ ఇన్చార్జి పి ఎల్ లక్ష్మీనారాయణ, కేశేపల్లి నాగేంద్ర, కేశవరెడ్డి, అది కేసేపల్లి, చిన్న, నడిమింటి రాము, తలారి హరీష్, తలారి మహేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## నార్పల లో బైక్ నుంచి నగదు దొంగలించిన దొంగ అరెస్ట్...



నార్పల (భారత్ రిపోర్టర్) మండల కేంద్రంలోని స్థానిక సంత మార్కెట్లో మధ్యాహ్నం ఒకటిన్నర ద్విచక్ర లోని 3లక్షల నగదును దొంగలించిన దొంగ ఎరికిల బండి చిన్న అనే దొంగను పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో సిఐ కౌలుట్లయ్య ఎస్ఐ సాగర్ వివరాలు వెల్లడించారు, మండల కేంద్రంలోని స్థానిక సంత బజారులోని దస్తగిరి బట్టల షాపు దగ్గర వెంకటం పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు అతని భార్య బ్యాంకు 2024 అక్టోబర్ 5వతేదిన నార్పల స్టేట్ బ్యాంకు నుండి మూడు లక్షల నగదు డ్రా చేసుకొని ద్విచక్ర వాహనం బ్యాగులో డబ్బు పెట్టి బట్టల దుకాణంలో బట్టలు కొనడానికి వెళ్లగా ద్విచక్ర వాహనం సైడ్ బ్యాగ్ లో ఉన్న మూడు లక్షల రూపాయల నగదును దొంగలు చోరీ చేశారు. సీసీ కెమెరాలు ఆధారంగా అన్ని కోణాలలో పోలీసులు అప్పటినుంచి విచారణ చేస్తున్నారు సోమవారం ఉదయం 11 గంటలకు రాబడిన విశ్వసనీయ సమాచారం మేరకు నార్పల హెచ్ పీ పెట్రోల్ బంకు వద్ద ఉన్న దొంగను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ కౌలుట్లయ్య ఎస్సై సాగర్ తెలిపారు, చోరీని చేదించిన సీఐ కౌలుట్లయ్య ఎస్సై సాగర్ పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ జగదీష్ రూరల్ డీఎస్పీ వెంకటేశులు ప్రత్యేకంగా అభినందించారు, ఈ సందర్భంగా సిఐ కౌలుట్లయ్య ఎస్ఐ సాగర్ మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో దొంగతనాలు అధికమయ్యాయి అని యువత సులువైన పద్ధతిలో డబ్బు సంపాదించాలన్న దురాశతో చోరీలకు పాల్పడుతున్నారని ప్రజలు కూడా ప్రతి ఒక్కరు వారి వారి డబ్బులు, వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా వస్తువులు కొనడానికి దుకాణాల వద్దకు వెళ్లిన నిర్లక్ష్యంగా ఉండకుండా అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా వ్యాపార సంస్థల నిర్వాహకులు అందరూ కూడా దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు...

## రాజ్యాంగ నిర్మాత డా బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి




నార్పల (భారత్ రిపోర్టర్) మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ బిజెపి జనసేన నాయకులతో కలిసి అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు.మండల తెలుగుదేశం నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు మాట్లాడుతూ...అంబేద్కర్ లేని దేశాన్ని మనం ఊహించలేమనిఆయన వలనే ఈ రోజు అన్ని వర్గాలను సమానంగా చూస్తున్నామనిరాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతుందని134ఏళ్లుగా ఒక వ్యక్తిని దేవునిగా ఆరాధిస్తున్నామని అంబేద్కర్ దళితులకే కాదు అందరికీ ఆరాధ్యమనిఅంబేద్కర్ రాజ్యంగం రాష్ట్రంలో కూటమి పాలన వచ్చాకే అమలవుతోందని ఆకుల విజయకుమార్ బాబు తెలియజేశారు

## ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నార్పల ప్రదీప్ ఆచారి నియామకం



నార్పల (భారత్ రిపోర్టర్) ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రదీప్ కుమార్ ఆచారిని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నా మీద ఎంతో నమ్మకంతో నాకు ఈ అవకాశం కల్పించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య కి,రాష్ట్ర అధ్యక్షులు మారేష్ కి,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రైజింగ్ రాజశేఖర్ గౌడ్ కి, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు సుభాష్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. బీసీల హక్కుల ప్రయోజనాల కోసం నా వంతు కృషి చేస్తానన్నారు.

భారత్ రిపోర్టర్ BHARATH REPORTER RNI.APTEL/16364/2023 జాతీయ తెలుగు దినపత్రిక



## బిఆర్ అంబేద్కర్ 1034వ జయంతిని పురస్కరించుకొని గిరిజన బాలికల వసతి గృహంలో న్యాయవిజ్ఞాన సదస్సు..



వాజేడు ప్రతినిధి (భారత్ రిపోర్టర్ ): ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో బి ఆర్. అంబెడ్కర్ 134వ జయంతినీ పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల వసతి గృహమును సందర్శించి, న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ గారు పాల్గొని మాట్లాడుతూ బి ఆర్ అంబెడ్కర్ గారి ఆశయాలు చాలా గొప్పవని, అయన రచించిన రాజ్యాంగం వలనె మనం ఇక్కడ రిజర్వేషన్ తో చదువు కుంటున్నామని, అంబేద్కర్ గారు ఆరోజుల్లో న్యాయవాది గా పనిచేసారని,ఆయన అడుగు జాడల్లో అందరు




నడవాలని కోరారు.మరియు విద్యాహక్కు చట్టం గురించి ,బాల్య వివాహ నిరోధక చట్టాల గురించి ,బాలకర్మికుల చట్టాల గురించి, పొక్సో చట్టం గురించి, మరియు ఉచిత న్యాయం ఎలా పొందాలో అవగాహన కల్పించడం జరిగింది .ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్ ,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఇ. ఓదెమ్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన

### భారతీయ జనతా పార్టీ నాయకులు

### అణగారిని వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

### బిజెపి కౌతాళం మండల అధ్యక్షులు యాంకన్న.



కౌతాళం మండల (భారత్ రిపోర్టర్):కౌతాళం మండల కేంద్రంలోని సోమవారం రోజున బిజెపి మండల అధ్యక్షులు యాంకన్న ఆధ్వర్యంలో అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు



యాంకన్న మాట్లాడుతూ అంబేద్కర్ అందరి మనిషి ఏఒక్క మనిషి కోసమో,జాతి కోసమో కాకుండా దేశ ప్రజలందరూ నావారే అంటూ అందరికి స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని అందించి ప్రతి పౌరుడి అభ్యున్నతికి పాటు పడిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.అంబేద్కర్ గారు ఒక అట్టడుగునున్న నిరుపేద కుటుంబంలో పుట్టి కుల వివక్షతకు గురై ఎన్నో అవమానాలను భరిస్తూ ఇంత గొప్ప స్థాయికి ఎదిగారు అదేవిధంగా తను రచించిన రాజ్యాంగం ద్వారా అట్టడుగునా జీవనం సాగిస్తున్న నిరుపేదలకు విద్య,వైద్యం మరెన్నో జీవనోపాధి అందిస్తూ పేద,ధనికులు అనే భేదం లేకుండా దేశంలో ఉండే ప్రతి ఒక్కరికి సమాన హెూదా అందించిన ఏకైక లక్ష్య సాధకులు అంబేద్కర్ అని అన్నారు.కావునా నేడు ప్రతి ఒక్కరూ సమాన హక్కులు పొందుతున్నారు అంటే దానికి కారణం అంబేద్కర్ అని, అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు యాంకన్న మరియు బిజెపి నాయకులు లింగన్న,విజయ్ ప్రకాష్,కృష్ణ నంద,జంగ్లీ భాష,ఖాదర్ ఖాన్, నారాయణ,అశోక్,అంజి, వీరేష్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది

## .భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించినభారతీయ జనతా పార్టీ నాయకులు

### అణగారిని వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

### బిజెపి కౌతాళం మండల అధ్యక్షులు యాంకన్న



కౌతాళం మండల (భారత్ రిపోర్టర్):కౌతాళం మండల కేంద్రంలోని సోమవారం రోజున బిజెపి మండల అధ్యక్షులు యాంకన్న ఆధ్వర్యంలో అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు యాంకన్న మాట్లాడుతూ అంబేద్కర్ అందరి మనిషి ఏఒక్క మనిషి కోసమో,జాతి కోసమో కాకుండా దేశ ప్రజలందరూ నావారే అంటూ అందరికి స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని అందించి ప్రతి పౌరుడి అభ్యున్నతికి పాటు పడిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.అంబేద్కర్ గారు ఒక అట్టడుగునున్న నిరుపేద కుటుంబంలో పుట్టి కుల వివక్షతకు గురై ఎన్నో అవమానాలను భరిస్తూ ఇంత గొప్ప స్థాయికి ఎదిగారు అదేవిధంగా తను రచించిన రాజ్యాంగం ద్వారా అట్టడుగునా జీవనం సాగిస్తున్న నిరుపేదలకు విద్య,వైద్యం మరెన్నో జీవనోపాధి అందిస్తూ పేద,ధనికులు అనే భేదం లేకుండా దేశంలో ఉండే ప్రతి ఒక్కరికి సమాన హెూదా అందించిన ఏకైక లక్ష్య సాధకులు అంబేద్కర్ అని అన్నారు.కావునా నేడు ప్రతి ఒక్కరూ సమాన హక్కులు పొందుతున్నారు అంటే దానికి కారణం అంబేద్కర్ అని, అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు యాంకన్న మరియు బిజెపి నాయకులు లింగన్న,విజయ్ ప్రకాష్,కృష్ణ నంద,జంగ్లీ భాష,ఖాదర్ ఖాన్, నారాయణ,అశోక్,అంజి, వీరేష్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వక్ఫ్ సవరణబిల్లు చట్టాన్ని రద్దు చేయాలి




కుకునూరు : ( భారత్ రిపోర్టర్ ): కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు రద్దు చేయకుంటే ముస్లిం ఆస్తులకు అండగా నిలిచి బీజేపీపై యుద్ధం చేస్తామని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండీ.మునీర్ హెచ్చరించారు.ముందుగా కుకునూరు మండల కేంద్రంలోని సంజయ్ నగర్ లో ఉన్న అంబేత్కర్ విగ్రహానికి కుకునూరు మండల సమితి ఆధ్వర్యంలో ఆయన పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ముస్లింలు,పలు పార్టీల నాయకులతో ప్రదర్శనగా బయలుదేరి వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని నినాదాలు చేస్తూ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా మునీర్ మాట్లాడుతూ,దేశంలో మైనార్టీ ప్రజల హక్కులను కాలరాసే వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదించడం వెనుక బీజేపీ భారీ కుట్ర పన్నిందని పేర్కొన్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా ఏకపక్ష ధోరణితో ప్రవేశ పెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేవలం ముస్లింలను టార్గెట్ చేసుకున్న బీజేపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై సీపీఐ ముస్లింలతరుపున పోరాటానికి సిద్ధమని తెలిపారు.వక్ఫ్ సవరణ బిల్లు రద్దు ఆలస్యం చేస్తే పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని మునీర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పోలవరం నియోజక వర్గ కార్యదర్శి కారం. దారయ్య, కుకునూరు మండల సమితి కార్యదర్శి మైసాక్షి. వెంకటాచారి,ఏలూరు జిల్లా సమితి సభ్యులు కొన్నె. లక్ష్మయ్య, కూరాకుల. బాబూరావు, పలు పార్టీల నాయకులు,పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

## చౌటపల్లి గ్రామం లో ఘనంగా డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు







మఠంపల్లి :సూర్యాపేట జిల్లా, (భారత్ రిపోర్టర్): నాడు అంబేద్కర్ జయంతి రోజున తలపెట్టిన ఒక మహెూనథ కార్యక్రమం అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని చౌటపల్లి గ్రామంలో ఈ ట్రస్ట్ ద్వారా గ్రామం లోనీ నిరుపేద కుటుంబాలకి ట్రస్ట్ ద్వార కొంతసహాయాన్ని చేసుకుంటు వస్తున్నామని అలాగే ఈ సంవత్సరం డా.బి ఆర్ అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ చౌటపల్లి 2 వ వార్షికోత్సవం సందర్భంగా ట్రస్ట్ నుంచి నాలుగు కుటుంబాలకు సహాయం చేయటం జరిగిందని ఈ కార్యక్రమానికి ట్రస్ట్ లో ఉన్న సభ్యులు మరియు మేము ఉన్నాము అంటూ గ్రామ పెద్దలు కొంత మంది తమతో చేతులు కలిపి సహాయం చేయ నిశ్చయించు కున్నారని ట్రస్ట్ సభ్యులు తెలిపారు ఇట్టి కార్యక్రమం లో రెడపంగు విజయ ( కార్యదర్శి ) కొండేటి రామిరెడ్డి వీరంరెడ్డి నర్సింహారెడ్డి మునగాల నాగిరెడ్డి, సింగారపు శ్రీను, గుండెపంగు శ్రీను ఎస్ ఐ ,నూకపంగు జాన్ ( హెడ్ కానిస్టేబుల్ ),మద్ది హుసేన్ రెడ్డి,వీరంరెడ్డి వీరారెడ్డి,ఐతగాని వీరబాబు , పేరం కొండలు లతో పాటు మాజీ జడ్పీటీసీ సింగరపు సైదులు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నా చిన్నలకు పెద్దలకు శ్రేయోభిలాషులకు ట్రస్ట్ తరుపునధన్యవాదములు తెలిపారు.

## చిన్నారికి సూపర్ మెమరీ.. ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు

### - జ్ఞాపకశక్తిలో అసమాన ప్రతిభ చూపిన చిన్నారి హర్షిణి

రెంటచింతలకు చెందిన చిన్నారి తన అసమాన ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంటోంది. పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్లుగా.. అద్భుతమైన జ్ఞాపకశక్తితో అదరగొడుతోంది. కేవలం నిమిషాల వ్యవధిలోనే గణిత శాస్త్రజ్ఞుల పేర్లు తో పాటు వారి శాస్త్రాల పేర్లు మొత్తం 45 పేర్లను ఒక నిమిషం 19 సెకండ్ల వ్యవధిలోనే చెప్పేసి అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. తన అద్భుత జ్ఞాపకశక్తితో ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు సంపాదించింది ఈ ఆరేళ్ల చిన్నారి హర్షిణి. మా చిన్నారికి మాట్లాడటం అంటే చాలా ఇష్టం. వాటన్నింటినీ రికార్డు చేసి, ఆ వీడియోను ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంస్థకు పంపాం. దాంతో హర్షిణి ప్రతిభ గుర్తించిన సంస్థ రికార్డుకు సంబంధించిన ధృవీకరణ పత్రం, మెడల్, మెమొంటో అందించినట్లు చిన్నారి తల్లిదండ్రులు శ్యామల రవి కిషోర్ రెడ్డి, సావిత్రి తెలిపారు. మేము ఆటల ద్వారానే ఆమెకు అన్ని నేర్పించేందుకు ప్రయత్నిస్తాం. వివిధ రకాల విషయాల గురించి చెబుతాము. దీంతో ఆమెలో కంఠస్థం ధోరణి పెరుగుతుంది. చిన్నారి సాధించిన ఘనత పట్ల మేమందరం గర్విస్తున్నాం అని చిన్నారి తల్లిదండ్రులు తెలిపారు. అంతేగాక ఆమె జ్ఞాపకశక్తి మరింతగా వృద్ధి చెందేలా మౌనికశ్రీ అకాడమీలో ప్రత్యేక శిక్షణను ఇప్పిస్తున్నట్లు వారు వెల్లడించారు. చిన్నారి తండ్రి రవి కిషోర్ రెడ్డి వ్యాపారరీత్యా నల్లపాడులో నివాసం ఉంటుండగా అమ్మ సావిత్రి గృహిణి. రికార్డు ధ్రువీకరణ పత్రాన్ని రాజ్యసభ ఎంపీ ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి చేతులు మీదుగా అందుకున్న చిన్నారి హర్షిణిని అందరూ ప్రశంసించారు.

## అమినాబాద్ లో ఘనంగా జరిగిన అభయాంజనేయ స్వామి రథోత్సవ వేడుకలు....

మండల పరిధిలోనే అమీనాబాద్ గ్రామంలో ఆదివారం అభయాంజనేయ స్వామి రథోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ఉదయం నుండి పూజా కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలోనే ప్రజలంతా అభయాంజనేయ స్వామిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం 5 00 గంటలకు రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. అలాగే జాతర సందర్భంగా గ్రామంలో చెక్కభజన వివిధ సంస్కృతి కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌరవ సలహాదారుడు భైరపు మధుబాబు చౌదరి, సర్పంచ్ బైరపు విజయలక్ష్మి, మాజీ ఎంపీపీ ఏంభాయ్ భూలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి గోపాల్, వీఆర్వో నాగలక్ష్మి, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్ చౌదరి, వైఎస్ఆర్సిపి నాయకులు ఎం భాయ్ రామాంజనేయులు, టిడిపి నాయకులు సోమశేఖర్, గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు ఎంబాయి తిరుమలేశు, రవి, శేఖర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మల్లికార్జున పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## రావూస్ కళాశాల విద్యార్థులను అభినందించిన : మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

జూనియర్ మరియు సీనియర్ ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించిన రావూస్ విద్యార్థులను మైనారిటి మరియు న్యాయశాఖ మంత్రివర్యులు శ్రీ ఎన్.ఎమ్.డి ఫరూక్ అభినందించారు. బైపిసి గ్రూపు నందు రాష్ట్రస్థాయి మార్కులు 1000 కి 991 మార్కులు సాధించిన ఆకుల మంజులత ను, ఎంపిసి విభాగములో సి. రవితేజ 1000 కి 989, బి. నాగశేషు కుమార్ 1000 కి 987 మార్కులు మరియు జూనియర్ ఎంపిసి విభగాములో 470 కి 464 మార్కులు సాధించిన ఐ. సుల్తానాను, బైపిసి విభాగములో జెవి మనోహర్ 440 కి 436 మార్కులు అలాగే సిఇసి విభాగము నందు కె. ఇందర్ 500 కి గాను 482 మార్కులు, ఎంఇసి విభాగములో 500 మార్కులను గాను 478 మార్కులు సాదించిన జె. తులసినాథ్ను అభినందించారు. అలాగే రాష్ట్రస్థాయిలో నంద్యాల జిల్లా కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేయడానికి కృషి చేసిన కళాశాల చైర్మెన్ శ్రీ ఎ.యం.వి. అప్పారావుని డైరెక్టర్ ఎ. మోనిచంద్రని మంత్రి ఫరూక్ అభినందించారు. ఇంతటి ఫలితాలు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులను, అధ్యాపకులను అభినందించారు.

## నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్మానుష్యమైన ప్రదేశాల్లో పోలీస్ డ్రోన్ల నిఘా

జిల్లా ఎస్పీ శ్రీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలో క్రైమ్ ప్రోన్ ఏరియా ల పై నిరంతరం నిఘా ఏర్పాటు చేసి నేరాలకు అడ్డుకట్టు వేస్తున్న జిల్లా పోలీసులు. నేషనల్ హైవే చుట్టుప్రక్కల ఉన్న నిర్మానుష్యమైన ప్రదేశాల్లో డ్రోన్లు నిఘా ఏర్పాటుచేసి, అసాంఘిక కార్యకలాపాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డు కట్టు వేస్తున్నారు.గంజాయి వినియోగం, పేకాట శిబిరాలు, నాటుసారా తయారీ,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి న్యూసెన్స్ సృష్టించిన వారిపై, ఈవిటీజింగ్, చైన్ స్నాచింగ్ మొదలగు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అరికట్టేందుకు ప్రత్యేక చర్యలను డ్రోన్ లతో చేపడుతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై కేసుల%ౌ

## రాజకీయాలు కతీతంగా పేదవారికి ట్రస్ట్ ద్వారా సేవలు

నూజివీడు: రాజకీయాలకతీతంగా పేద వారికి తమ ట్రస్ట్ ద్వారా సేవలందిస్తామని స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ అన్నారు. ఈ నెల 13 వ తేదీ ఆదివారం బాపులపాడు స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో అన్వీ సూపర్ స్పెషాలిటీ క్లినిక్ ఆధ్వర్యంలో జరగనున్న ఉచిత మేఘ వైద్య శిబిరం కు సంబంధించి బ్రోచర్ ను శుక్రవారం ఉదయం ట్రస్ట్ సలహాదారు డి.వి. రమణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం శ్రమించి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. డి.వి.రమణ మాట్లాడుతూ స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వీరమాచినేని సత్యప్రసాద్ శ్రీదేవి దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అనిర్వచనీయమని అన్నారు.

# అస్పృశ్యత, వెలివేతలకు అణిచివేతలకు దాస్టికాలకు ఎదురొడ్డి పోరాటం చేసిన ధీరుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్... ఎస్టి,ఎస్సీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు













చిలకలూరిపేట ఏప్రిల్ 14 (భారత్ రిపోర్టర్)ః-భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బొమ్మను కరెన్సీ నోట్లపైన ముద్రించాలని కోరుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా మహా ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం ఎన్.ఆర్.టి. సెంటర్లో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు మాట్లాడుతూః "అంబేద్కర్ కి"చదువు కోవాలంటే కులం అడ్డు వచ్చిందని,మంచినీళ్లు తాగాలంటే కులం అడ్డుగా నిలబడిందని, పనులు చేసే చోట,దండం పెట్టుకునే చోట అన్నిచోట్ల కులమే అన్నింట్లోనూ కులమే కుల పిశాచి కోరాలు చాచిన కాలంలో1891 ఏప్రిల్ 14న అణకారిన వర్గాలకు ఆశాకిరణమై అభినవ సూర్యుడు జన్మించారని,మిగతా వాళ్ళ లాగానే అంబేద్కర్ కి కూడా చిన్నతనం నుంచి కులమే ఒక భూతంలాగా అడ్డు పడిందని,అందరిలాగా అంబేద్కర్ బెదిరిపోలేదు అవమానాలు సహిస్తూనే ముందు ముందు తనలాగా ఎవరు కూడా అవమానాలు పడకుండా ఏం చేయాలో ఆలోచించి, ఆచరించారని,ముంబైలోని "ఎన్ఫీల్డ్ స్టోన్" హైస్కూల్ లో చదువుతున్నప్పుడే కులపిచ్చి ఎంతగా ఉందో అంబేద్కర్ కి అర్థమైందని,అంటరాని కులములో పుట్టావంటు అంబేద్కర్ ని తోటి విద్యార్థులు తరగతి గదిలోనికి రానిచ్చేవాళ్ళు కారని, బయటే ఉండి పాఠాలు వినేవాడని అయినా ఎప్పుడు చదువులో ముందుండేవాడని చిన్న వయసులోనే రమాబాయితో అంబేద్కర్ కు పెళ్లయిందని,అయినా చదవ ఆపలేదని ఈ సందర్భంగా తెలియజేశారు.1907లో మెట్రిక్యులేషన్ పూర్తి చేశారని,1912లో ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్ లో బొంబాయి యూనివర్సిటీ నుంచి డిగ్రీ సాధించారని పలువురు కొనియాడారు. బరోడా రాజ సంస్థానంలో ఏడాది పాటు గుమస్తాగా పనిచేశారు అప్పుడే అంబేద్కర్ సత్తా ఏంటో జనాలకు తెలిసింది అంబేద్కర్ మాములు స్టూడెంట్ కాదని బరోడా ప్రభువు గ్రహించారని పై చదువులు కోసం అంబేద్కర్ ని అమెరికా పంపించారని,కొలంబియా యూనివర్సిటీ నుంచి పీజీ ,పీ.హెచ్.డి.లు సాధించారని,ఆ తర్వాత లండన్ వేళ్ళారని,అంబేద్కర్ 1921,1923లో లండన్ లో రెండు డాక్టరేట్లు సాధించారు. ఒక వ్యక్తి నాలుగు పీ.హెచ్.డి. డాక్టరేట్లు సాధించిన ఘనత అంబేద్కర్ కే దక్కుతుందని పలువురు నాయకులు ప్రసంచించారు.1926 లాయర్ గా ప్రాక్టీస్ చేశారని అక్కడే అంటరానితనంపై తొలిసారిగా పిడికిలి బిగించారని, "బహిష్కృత ఇతకారిని సభ "అనే సంస్థని ఏర్పాటు చేసి దళితుల అభ్యున్నతి కోసం కృషి చేశారని,అట్టడుగు వర్గాలకు చదువు ఆయుధమని చెప్పిన మహెూన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అంటూ కొనియాడారు.అంటరాని కులమని ముద్ర పడిన వాళ్ళని గుడిలోనికి తీసుకుపోయారని,వాళ్ల మీద ఉన్న వివక్షను ఎదిరించి చెరువులో మంచినీళ్లు తాగించారని,ఇలా కులం జూలం పై అంబేద్కర్ తిరగబడ్డారని ఈ సందర్భంగా తెలియజేశారు.1936లో ఇండిపెండెంట్ లేబర్ పార్టీ పెట్టి ముంబై సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ పోటీ చేశారని,ఆ తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరి దళితులు వాయిస్ గా మారారు తక్కువ కులస్తులుగా ముద్ర పడిన వాళ్ళకి ప్రత్యేక నియోజకవర్గాలు కావాలని పట్టుపట్టారని. దేశానికి తొలి న్యాయ శాఖ మంత్రిగా పనిచేశారని, మరి ముఖ్యంగా దేశానికి దశ-దిశను చూపెట్టేందుకు రాజ్యాంగ రచన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించారని,భారత రాజ్యాంగం ఇంత సమగ్రంగా ఉందంటే దానికి అంబేద్కర్ తెలివితేటలే కారణం అని ఈ సందర్భంగా ఆయనకు గొప్పతనాన్ని తెలియజేశారు,అణగారిన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా జీవితాంతం పోరాటం చేసిన బాబాసాహెబ్ 1956 డిసెంబర్ 6న స్వర్గస్తులయ్యారు .ఆయన లేకున్నా ఆయన నింపిన చైతన్యం కోట్లాదిమందిలో ప్రవహిస్తూనే ఉంటుందని, చివరిగా అంబేద్కర్ చెప్పిన ఒక సూక్తి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది నేను తీసుకెళ్తున్న "చైతన్య రథాన్ని" వీలైతే ముందుకు తీసుకోండి అలా చేయలేనప్పుడు దాన్ని అక్కడే అలా వదిలేయండి అంతేగాని వెనక్కి మాత్రం తీసుకొని పోవద్దన్నారని బాబాసాహెబ్ యొక్క జీవితాన్ని కొనియాడుతూ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు, అంతేకాకుండా ఆయన యొక్క అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడిచి ఆయన చేసిన సేవలను ప్రతిక్షణం సమాజానికి అందించాలని ఈ సందర్భంగా పలువురు నాయకులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టి,ఎస్సి, బిసి,మైనార్టీ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.